ప్రజాశక్తి

బుధవారం 27 సెప్టెంబర్ 2023   8 పేజీలు

గుంటూరు   పల్నాడు

గుటూరు అంబేద్కర్ సెంటర్‌లో, పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద నిరసనలో అంగన్వాడీలు, నాయకులు

ఫ్రెండ్లీ గవర్నమెంట్ అంటే నిర్బంధమా?

అంగన్‌వాడీల అరెస్టుపై సిఐటియు, ఎఐటియుసి నిరసన

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

తాము అధికారంలోకి వస్తే ఉద్యోగులతో ఫ్రెండ్లీ గవర్నమెంట్‌గా వ్యవహరిస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేసి, ఇప్పుడు ప్రజా ఉద్యమాలపై నిర్బంధాలకు పూనుకుంటుందని సిఐటియు, ఎఐటియుసి నాయకులు విమర్శించారు. అంగన్‌వాడీలపై నిర్బంధానికి వ్యతిరేకంగా మంగళవారం గుంటూరులోని అంబేద్కర్ సర్కిల్ వద్ద, పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట, చిలకలూరిపేటలో నిరసన తెలిపారు. గుంటూరులో నిరసనకు ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి పి.దీప్తి మనోజ అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి తమ పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణ కంటే రూ.వెయ్యి అదనంగా అంగన్వాడీలకు జీతాలు ఇస్తామని హామీ ఇచ్చి,విస్మరించిందన్నారు. అంగన్వాడీ సెంటర్లలో పిల్లలకు ఐదు గ్రాముల నూనెతో పౌష్టికాహారం ఎలా అందించాలని ప్రశ్నించారు. అంగన్వాడి సెంటర్లలో మంచినీళ్లు కూడా ప్రభుత్వం ఇవ్వడం లేదని, ఎప్పుడో 10-20 ఏళ్ల క్రితం వంట సామగ్రి ఇచ్చారని, కొన్ని సెంటర్లకు గ్యాస్ కనెక్షన్ ఒకచోట ఉంటే పంపిణీ ఒకచోట ఉండటం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. అంగన్వాడీలు ఎదుర్కొంటున్న

▶ 2లో

పిడుగుపడి ఇద్దరు మహిళా కూలీలు దుర్మరణం

ప్రజాశక్తి - మేడికొండూరు

సువార్త, ప్రభావతి మృతదేహాలు

పిడుగుపాటుతో ఇద్దరు మహిళా కూలీలు దుర్మరణం పాలైన ఘటన గుంటూరు జిల్లా మేడికొండూరు మండలం మందపాడులో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దొడ్డ సువార్త (45), బిల్లా ప్రభావతి (22) మరో 10 మంది కలిసి ఉదయం 10 గంటల తర్వాత మిర్చి నాటు కోసం వెళ్లారు. 11 గంటల నుండి వర్షం మొదలైంది. వర్షంలోనే పనులు కొనసాగించారు. మధ్యాహ్నం 2.30 గంటల తర్వాత పిడుగు పడడంతో సువార్త, ప్రభావతి అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించిన పోలీసులు కేసు నమోదు చేశారు. ఇదిలా ఉండగా మృతురాలు సువార్తకు కుమారుడు, కుమార్తె కాగా, మరో మృతురాలు ప్రభావతికి మూణ్ణెల్ల కిందటే వివాహమైంది. వీరి మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. మృతుల కుటుంబాలను తహశీల్దార్ శ్రీనివాస్‌శర్మ పరామర్శించి, ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సాయం అందించారు.

8 లో

ఆరోగ్యాంధ్రప్రదేశ్‌కు ప్రభుత్వం కృషి

8 లో

జాషువా రచనలు అజరామరం

నేడు జాషువా జయంతి సభ

- రాచపాళెం చంద్రశేఖరరెడ్డికి జాషువా పురస్కారం
- విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ పాశం రామారావు

ప్రజాశక్తి - గుంటూరు

నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా 128వ జయంతి సభ బుధవారం 2/7 బ్రాడీపేటలోని జాషువా విజ్ఞాన కేంద్రం మీటింగ్ హాలులో సాయంత్రం 5 గంటలకు నిర్వహికస్తామని విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ పాశం రామారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సంవత్సరం ఇచ్చే జాషువా కవితా పురస్కారాన్ని ప్రముఖ అభ్యుదయ కవి, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత రాచపాళెం చంద్రశేఖరరెడ్డికి ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. 'జాషువా సాహిత్యం- సామాజిక న్యాయం' అంశంపై సదస్సు ఉంటుందని,

▶ 2లో

పేద కుటుంబం.. పెద్ద మనసు

బ్రెయిన్ డెడ్ అయిన విద్యార్థి కట్టా కృష్ణ అవయవదానం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ఆస్పత్రి వద్ద కృష్ణ కుటుంబీకులు

రెక్కల కష్టం మీదే ఆధారపడి బతికే పేద కుటుంబం తమ పెద్ద మనస్సును చాటుకుంది. తమ కుమారుని మరణం మరికొందరికి ప్రాణాం కావాలని అవయవదానానికి ముందుకు వచ్చింది.. స్థానిక అడ్డరోడ్డు సెంటర్ వద్ద రెండు రోజుల క్రితం కేరళ ట్రావెల్స్ బస్సు ఢీ కొట్టిన ఘటనలో బ్రెయిన్ డెడ్ అయిన విద్యార్థి అవయవ దానం చేశారు. ఈ ఘటనలో వాజిత అనే విద్యార్థిని కొద్ది గంటల్లోనే మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే గాయపడిన మరో విద్యార్థి కట్టా కృష్ణ (19)కు గుంటూరులోని రమేష్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. బ్రెయిన్ డెడ్ నేపథ్యంలో అవయవాలను దానానికి తల్లిదండ్రులు అంగీకరించడంతో వాటిని గ్రీన్ ఛానల్ ద్వారా వివిధ ప్రాంతాలకు తరలించారు. హెలికాప్టర్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి గుండెను తిరుపతిలోని పద్మావతి చిల్డ్రన్‌కేర్ ఆసుపత్రికి తరలించారు. లివర్‌ను విశాఖపట్నానికి, కిడ్నీలను కర్నూలు జిల్లాకు తరలించారు. పట్టణంలోని శాంతినగర్‌లో నివాసం ఉండే కృష్ణ తండ్రి రాజు ఆటో డ్రైవర్ కాగా తల్లి మల్లీశ్వరి కూలి పనులకు వెళ్తుండారు. వీరికి మరో ఇద్దరు కుమారులు ఉన్నారు.

మద్యం అక్రమ తరలింపుపై కేసులు నమోదు చేయండి

సెబ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య

ప్రజాశక్తి - మాచర్ల

తెలంగాణ నుండి రాష్ట్రంలోకి వచ్చే అన్ని వాహనాలను క్షుణంగా పరిశీలించాలని, ఆక్రమంగా మద్యాన్ని తరలించే వారిపై కేసులు నమోదు చేయాలని అధికారులను స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఇబి) హెడ్ క్వార్టర్స్ డిప్యూటి కమిషనర్ పి.నాగమద్దయ్య ఆదేశించారు. మంగళవారం ఆయన పల్నాడు జిల్లా నరసరావుపేట సెబ్ సూపరింటెండెంట్ ఎస్.దుర్గాప్రసాద్‌తో కలిసి మాచర్ల సెబ్ ఇన్‌స్పెక్టర్ జివి ప్రసాదరెడ్డితో స్థానిక అధికారుల పనితీరుపై సమీక్షించారు. అనంతరం విజయపురిసౌత్‌లోని సెబ్ చెక్‌పోస్టు పనితీరును పరిశీలించి పనితీరు బాగలేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక నుండి నాన్ డ్యూటి పెయిడ్ మద్యం రవాణా, నాటుసారాయి విక్రయాలపై కఠినంగా వ్యవహరించి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చే ఆక్రమ మద్యం, నాటు సారాయి నిరోధానికి తీసుకోవలసిన చర్యలపై సూచించారు. వివిధ కేసుల్లో పట్టుబడిన నిందితుల్ని బైండోవర్ చేయాలన్నారు.

నేడు జాషువా జయంతి సభ

(మొదటి పేజీ తరువాయి)

మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పాపినేని శివశంకర్, అభ్యుదయ రచయితల సంఘం అఖిల భారత అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమానికి శాసన మండలి సభ్యులు కె.యస్.లక్ష్మణరావు అధ్యక్షత వహిస్తారని పేర్కొన్నారు. గత 12 సంవత్సరాల నుండి జాషువా విజ్ఞానకేంద్రం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తునట్లు, గతంలో సుద్దాల ఆశోక్‌తేజ, గోరటి వెంకన్న, పాటిబండ్ల ఆనందరావు, కత్తి పద్మారావు, నల్లి ధర్మారావు, చంద్రబోస్, స్త్రీ వాద రచయిత్రి ఓల్గా, పాపినేని శివశంకర్ తదితర ప్రముఖులకు జాషువా సాహిత్య పురస్కారాలు అందజేసినట్లు తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్లయినా సమాజంలో కులవివక్ష, అంటరానితం, దళితులపై దాడులు, మహిళలపై అత్యాచారాలు కొనసాగుతూనే ఉన్నాయని, వీటికి వ్యతిరేకంగా జాషువా తన సాహిత్యాన్ని సమాజానికి అందించారని, ఈ నేపథ్యంలో జరిగే సభలో ఎక్కువ మంది పాల్గొనాలని కోరారు.

చంద్రన్న విద్యాదానం పథకం ద్వారా సాయం

ప్రజాశక్తి - గుంటూరు : మన్నవ సహకారం - చంద్రన్న విద్యాదానం పథకం కింద ఇంటర్ విద్యార్థికి రూ.30వేలు ఆర్థిక సాయాన్ని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ మంగళవారం అందజేశారు. వట్టిచెరుకూరు మండలం, కొర్నెపాడుకు చెందిన టీడీపీ కార్యకర్త ఈగ జనార్ధనరావు వ్యవసాయం కలిసి రాక అప్పుల భారంతో ఆత్మహత్యకు పాల్పడ్డారు. జనార్ధనరావు కుమార్తె ఈగ నాగలక్ష్మీ ప్రస్తుతం ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. తండ్రి అకాల మరణంతో చదువుకు దూరమైన నాగలక్ష్మీకి మన్నవ మోహనకృష్ణ అండగా నిలిచారు.

ఫ్రెండ్లీ గవర్నమెంట్ అంటే నిర్బంధమా?

(మొదటి పేజీ తరువాయి)

సమస్యలు ప్రభుత్వ దష్టికి తీసుకువచ్చేందుకు విజయవాడలో ధర్నాకు పిలుపునిస్తే అంగన్వాడి కార్యకర్తలు విజయవాడ రాకుండా ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం ప్రభుత్వ దమన నీతికి నిదర్శనమని మండిపడ్డారు. ఈ విధంగా నిర్బంధాలు ప్రయోగిస్తే గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వి.రాధాకష్ణమూర్తి మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేయమని శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న అంగన్వాడీలపై పోలీసు నిర్బంధాన్ని ప్రయోగించడం హేయమైన చర్యన్నారు. ఒకవైపు విజయవాడలో ధర్నా చేసుకునేందుకు పోలీసులు పర్మిషన్ ఇచ్చి, రెండో వైపు జిల్లాల నుండి కార్మికులు రాకుండా జిల్లాలలోనే అక్రమ అరెస్టులు చేస్తున్నారని విమర్శించారు. కార్మికులు, ప్రజలు తమ నిరసనను తెలియజేయకుండా ఈ ప్రభుత్వం వారి గొంతు నొక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎ.అరుణ్ కుమార్, సిఐటియు నగర తూర్పు, పశ్చిమ కమిటీల ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, బి.ముత్యాలరావు ప్రసంగించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు డి.లక్ష్మీనారాయణ, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ఎం.హనుమంతురావు, నాయకులు కె.మాల్యాద్రి, ఆర్.అంజిబాబు, ఎం.శ్రీనివాసరావు, సిఐటియు నగర పశ్చిమ కమిటీ అధ్యక్షులు బి.సత్యనారాయణ, నాయకులు షేక్ ఖాసీంవలీ, ఆది నికల్సన్, కె.నళినీకాంత్, షేక్ ఖాసిం షహీద్, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు చిన్న వెంకయ్యమ్మ, షేక్ బాజీబి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

అసెంబ్లీ సమావేశాల సందర్భంగానైనా అంగన్వాడీల సమస్యలను పరిష్కరిస్తారనే ఉద్దేశంతో చలో విజయవాడకు పిలుపునివ్వకగా సమస్యలపై శ్రద్ధ లేని ప్రభుత్వం అంగన్వాడీలను ఎక్కడికక్కడే నిర్బంధించారని, అరెస్టులకు పూనుకుందని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కెపి మెటిల్డాదేవి, జి.మల్లేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టులను ఖండిస్తూ పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో స్థానిక వినుకొండ రోడ్డులోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మెటిల్డాదేవి, మల్లేశ్వరి మాట్లాడుతూ మహాధర్నాకు సంబంధించి అధికారులకు వినతి పత్రాలు ఇచ్చామని, సమస్యలను పరిష్కరించకుంటే ఉద్యమిస్తామని హెచ్చరించామని, అయినా యూనియన్ నాయకులను ప్రభుత్వం చర్చలకు పిలవలేదని అన్నారు. అంగన్వాడీల అక్రమ అరెస్టులు, నిర్బంధాలు నియంత పాలనకు నిదర్శనమన్నారు. మూడ్రోజులు ముందు నుంచే యూనియన్ నాయకుల ఇళ్ల ముందు పహారా కాసిన పోలీసులు ఎక్కడికక్కడే అంగన్వాడీలను అడ్డుకున్నారన్నారు. ఇంత నిర్బంధం ఎందుకని ప్రశ్నించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాప్‌లతో అంగన్వాడీలు మానసిక ఒత్తిడికి గురై అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యాప్‌లలో పనిచేసేందుకే ఎక్కువ సమయం పడుతోందని, సెంటర్ల నిర్వహణ కష్టంగా ఉందని ఆవేదన వెలిబుచ్చారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయ నాయక్ మాట్లాడుతూ అంగన్వాడీల పట్ల పోలీసుల తీరు హేయమన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేని ముఖ్యమంత్రికి ధర్నాలను అడ్డుకోవడం, నిర్బంధాలు చేసే హక్కు లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం కంటే మెరుగైన వేతనాలు ఇస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. అంగన్వాడీలపై కక్ష సాధింపు చర్యలు రాజకీయ వేధింపులు ఆపకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాడతామని హెచ్చరించారు. సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా గ్రాట్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిరసనకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు విజయ్ కుమార్, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి, సిఐటియు నాయకులు సంఘీభావం తెలిపారు. యూనియన్ నాయకులు కవిత, బి.నిర్మల, మాధవి, రమణ, కమరున్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చిలకలూరిపేట

సమస్యల పరిష్కారం కోసం విజయవాడలో ధర్నాకు వెళ్తున్న అంగన్వాడీలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు ఖండించారు. ఈ మేరకు మంగళవారం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. యూనియన్ డివిజన్ అధ్యక్షులు జి.సావిత్రి, సిఐటియు మండల కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంగన్వాడీలను, సిఐటియు నాయకులు అర్ధరాత్రి పూట అరెస్టు చేయటం ద్వారా ఉద్యమాల్ని అపాలనుకుంటే అది పొరపాటన్నారు. ఇప్పటికే అంగన్వాడీలు రాష్ట్రవ్యాప్తంగా పలు రూపాల్లో నిరసనలు తెలిపారని, విన్నవించారని, అయినా ప్రభుత్వంలో స్పందన లేదని అన్నారు. అసెంబ్లీ సమావేశాలు సందర్భంగా అయినా సమస్యలను చర్చించి న్యాయం చేస్తారని భావిస్తే అర్ధరాత్రిళ్లు అరెస్టులు, వాహనాల తనిఖీల ద్వారా నిర్బంధం దారుణమని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నాయకులతో చర్చించాలని, సమస్యల పరిష్కారానికి పూనుకోవాలని కోరారు. కార్యక్రమంలో షేక్ మీరాభి, జి.లక్ష్మీదేవి, విల్సన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - అమరావతి

అంగన్వాడి వర్కర్స్ ఉద్యమాలని పోలీసు బలగాలతో అణిచివేయాలని ప్రభుత్వం చూస్తోందని సిఐటియు మండల కార్యదర్శి బి.సూరిబాబు విమర్శించారు. ఈ మేరకు మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు తన పాదయాత్రలో అంగన్వాడీల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. గత ప్రభుత్వాలు కూడా ఇలాంటి అణచివేతలకు పాల్పడి ప్రజా వ్యతిరేకతను కూడగట్టుకుందని అన్నారు. సమావేశంలో సిఐటియు అధ్యక్షులు షేక్ రఫీ, ఎం.నవీన్, సయ్యద్ మొహిద్దీన్ వలి పాల్గొన్నారు.

మణిపూర్‌ను మరిపించేందుకే మహిళా బిల్లు : కాంగ్రెస్

మాట్లాడుతున్న తాంతియా కుమారి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన మణిపూర్ ఘటనను మరిపించేందుకు బిజెపి ప్రభుత్వం మహిళా బిల్లును తెరమీదకు తెచ్చిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షులు తాంతియా కుమారి అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం పల్నాడు జిల్లా మహిళా కాంగ్రెస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అలెగ్జాండర్ సుధాకర్ అధ్యక్షత వహించారు. తాంతియా కుమారి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక మహిళలకు రక్షణ కరువైందన్నారు. బిజెపి చెబుతున్న మహిళ బిల్లు వెనుక ఎన్నో కుట్రలున్నాయని, బిజెపి తన పాలలోని వైఫల్యాలను, మోసాన్ని కప్పిపుచ్చుకునేందుకు మతం పేరుతో విద్వేషాలు రెచ్చగొడుతోందని విమర్శించారు. మహిళ బిల్లులో ప్రధాన అంశాలు ఏమి ప్రస్తావించకుండా బిల్లు ఎలా ప్రవేశపెడతారని, ఎస్సీ ఎస్టీ ఓబీసీ మైనారిటీలకు ఎంత రిజర్వేషన్ కేటాయించారో చెప్పాలని అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లోనూ మహిళలు, బాలికలపై జరుగుతున్న అత్యాచారాలు బిజెపి పెద్దలకు కనిపించలేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.3 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని, రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని, యువతకు ఉపాధి, వ్యవసాయానికి ప్రాధాన్యం ఇస్తామని, సామాజిక పెన్షన్ రూ.4 వేలు ఇస్తామని, చేయూత కింద మహిళలకు ప్రతి మహిళకు రూ.2500 ఇస్తామని, ఉచిత ప్రయాణం తదితర వాగ్దానాలను రాహుల్ గాంధీ ఇప్పటికే మేనిఫెస్టోలో పెట్టారని వివరించారు. కాంగ్రెస్ పునాదులపై వైసిపి పుట్టిందని, అయితే బిజెపితో అంటకాగుతున్నందుకు ఆ పార్టీ సిగ్గుబడాలని అన్నారు. రానున్న ఎన్నికల్లో కలిసి వచ్చే పార్టీలతో పని చేస్తామన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు నాయకత్వంలో పార్టీ బలోపేతం అవుతుందని, షర్మిల నాయకత్వాన్ని అధిష్టానం ఆమోదిస్తే ఆహ్వానిస్తామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు కరీమూన్, విజయలక్ష్మీ, భారతి, కుమారి, రాధాకృష్ణ, యలమందారెడ్డి, చంద్రపాల్, ఎస్.కృష్ణ, రవికిషోర్, ఎస్.శ్రీను, నాగేంద్ర, నాగంజనేయులు, రాములురెడ్డి పాల్గొన్నారు. తొలుత అలెగ్జాండర్ సుధాకర్ పుట్టినరోజు సందర్భంగా కేక్‌ను కట్ చేశారు.

ఆటో నగర్ అభివృద్ధికి టిడిపి ఆటంకం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్ : పొన్నూరు ఆటోనగర్ అభివద్ధికి శ్రీ సాక్షి భావనారాయణ స్వామి ఆలయ నిర్వాహకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆటంకం కలిగిస్తున్నారని పొన్నూరు శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య విమర్శించారు. మంగళవారం జరిగిన అసెంబ్లీ శాసనసభ సమావేశంలో ఆయన మాట్లాడారు. అత్యంత పురాతనమైన శ్రీ భావన్నారాయణ స్వామి ఆలయంలో సరైన వ్యవహారం, వ్యవస్థ లేకపోవడంతో గత ఐదు సంవత్సరాల క్రితం వరకు ప్రతిరోజు భక్తులు పదిమంది కూడా రాని పరిస్థితి నెలకొంది అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ అందిస్తున్న సహాయ సహకారాలతో ఆలయం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. సిజిఎఫ్ విధులు రూ.45 లక్షలు, దాతలు అందించిన రూ 21 లక్షలతో ఆలయం అభివద్ధి చేస్తున్నామన్నారు. ఆలయ వ్యవస్థాపక ట్రస్టీలు ఆలయ అభివృద్ధికి ఆటంకం పరుస్తున్నారన్నారు. ఆలయ ఆస్తులు 900 ఎకరాల నుంచి నేడు 270 ఎకరాలకు చేరిందన్నారు. గత టిడిపి హయాంలో 300 ఎకరాల వరకు విక్రయించి టిడిపి నాయకుల కుటుంబ సభ్యుల పేర్లు పెట్టారని తెలిపారు. ఆలయ అభివద్ధితోపాటు ప్రజల వినతి మేరకు పొన్నూరులో ఆటోనగర్ నిర్మించాలని ఆలోచన చేశామన్నారు. నియోజకవర్గంలో తెలుగుదేశం దుష్ప్రచారం పార్టీగా మారిందన్నారు. వారు ప్రజలకు మంచి చేసే కార్యక్రమాలకు తోడ్పాటును అందించట్లేదని సభా దృష్టికి తెచ్చారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీ భావన్నారాయణ స్వామి ఆలయ ట్రస్టీల విషయంలో మంచి నిర్ణయం తీసుకొని ప్రజలకు మేలు చేయాలని కోరారు.

నిమజ్జనంలోనూ అధికారుల వివక్ష

ప్రజాశక్తి - నకరికల్లు : మండలంలోని కుంకులగుంట గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహ నిమజ్జన వేడుకలను త్వరగా పూర్తి చేయాలని సత్తెనపల్లి డి.ఎస్.పి ఆదినారాయణ తన సిబ్బందితో వెళ్లి హడావుడి చేయడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో మంగళవారం ఒక్క రోజే వైసిపి, టిడిపి పార్టీల వినాయక విగ్రహ నిమజ్జనాలు ఉన్నాయి. తెలుగు దేశం పార్టీ విగ్రహానికి ఎలాంటి అలంకరణలు చేయనీకుండనే నిమజ్జనానికి వెళ్ళ మనడంతో కార్యకర్తలు , మహిళలు డిఎస్పితో వాగ్వాదానికి దిగారు. ఉదయం పూట తెలుగుదేశం పార్టీ వారికి నిమజ్జన అనుమతులు ఇవ్వగా సాయంత్రం పూట వైసిపికి చెందిన విగ్రహానికి నిమజ్జనానికి పోలీసులు అనుమతులు ఇచ్చారు. మండలంలో అత్యంత సమస్యాత్మకమైన గ్రామం కావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సుమారు 50 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

ద్విచక్రవాహనం అదుపుతప్పి యువకుడు మృతి

ప్రజాశక్తి - ముప్పాళ్ల : ద్విచక్రవాహనం అదుపుతప్పి కాలవలో పడి యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని పలుదేవర్లపాడు గ్రామ పరిసరాలలో గల జిబిసి కెనాల్ వద్ద సోమవారం రాత్రి చోటుచేసుకుంది. అమరావతి మండలం ధరణికోటకు చెందిన వేముల గోపినాథ్ (26) తన ఇంటి ప్రక్కనే ఉంటున్న శ్యామ్ అనే అతని స్నేహితుడిని ముప్పాళ్ల మండలంలోని పలుదేవర్లపాడు గ్రామంలో వదిలిపెట్టి తిరిగి వెళ్ళుతుండగా పలుదేవర్లపాడు మూలమలుపు వద్దకు రాగానే ప్రమాద వశాత్తు బైక్ అదుపుతప్పి గల జిబిసి కెనాల్ లో పడిపోయింది. కేసు నమోదు కాలేదని ఎస్ఐ కిషోర్ బాబు తెలిపారు. ప్రమాదం జరిగిన ప్రదేశంలో గతంలో అనేక ప్రమాదాలు చోటుచేసుకున్న కనీసం అధికారులు హెచ్చరిక బోర్డులు పెట్టకపోవడంపై మండల ప్రజలు విమర్శిస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

మరొకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - రొంపిచర్ల

వేగంగా వెళ్తున్న బైక్ అదుపుతప్పి రోడ్డు మీద సిమెంట్ పోల్‌ను ఢీకొనడంతో బైక్ మీద ఉన్న మహిళ సంఘటన స్థలంలో మృతి చెందగా, మరొక వ్యక్తికి తీవ్ర గాయాలు అయిన సంఘటన మండలంలో తుంగపాడు గ్రామ సమీపంలో సోమవారం రాత్రి జరిగింది. ఈ సంఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు .. నరసరావుపేటకు చెందిన ఓ ఈవెంట్‌లో అశ్విని అనే మహిళ, మున్నా అనే యువకుడు పనిచేస్తున్నారు. సోమవారం రాత్రి రొంపిచర్లలో జరిగిన డ్యాన్స్ ఈవెంట్‌లో వారిరువురు పాల్గొని ముగిసిన అనంతరం నరసరావుపేటకు బైక్ మీద వెళ్ళుతున్నారు. ఈ క్రమంలో తుంగపాడు గ్రామ సమీపంలో గల బ్రిడ్జి వద్దకు రాగానే బైక్ అదుపుతప్పి రోడ్డు పైన గల సిమెంట్ పోల్ ను ఢీకొన్నది. ఈ సంఘటనలో బైక్ కింద పడిపోవడంతో బైక్ నడుపుతున్న మున్నాకు తీవ్రగాయాలు అయ్యాయి. బైక్ వెనుక కూర్చున్న అశ్విని రోడ్డు ప్రక్కన గల కాలువలో పడి తీవ్ర గాయాలు అయి అక్కడికక్కడే మృతి చెందారు. నరసరావుపేట వైపు వెళ్ళుతున్న వారు అక్కడ పడి ఉన్న వారిని గమనించి పోలీసులకు తెలియజేశారు. అనంతరం విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. కాల్వలో పడిన అశ్విని మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం నరసరావుపేట ఏరియా వైద్యశాలకు తరలించారు. అదే విధంగా తీవ్ర గాయాలు అయిన మున్నాను చికిత్స నిమిత్తం నరసరావు పేట ఏరియా వైద్యశాలకు తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. కాగా మృతురాలు అశ్విని తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లాకు చెందిన వారని పోలీసులు గుర్తించారు. మున్నా నరసరావుపేటకు చెందిన వాడని పోలీసులు తెలిపారు. మృతురాలి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ సిహెచ్ సురేష్ బాబు తెలిపారు.

మహిళ మెడలో గొలుసు చోరీ

ప్రజాశక్తి - గుంటూరు సిటి : మహిళ మెడ నుండి గొలుసు దొంగిలించన సంఘటన కొత్తపేట పరిధిలోని కాకుమాన్ వారి విదిలో చోటుచేసుకుంది. కొత్తపేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మద్ది శాంతకుమారి (45) మంగళవారం ఉదయం సుమారు 7 గంటల సమయంలో పాల ప్యాకెట్ కోసం బయటకు వచ్చి మరో మహిళతో రోడ్డుపై నుంచొని మాట్లాడుతూ ఉంది. పల్సర్ ద్విచక్ర వాహనంపై ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి శాంత కుమారి మెడలో ఉన్న బంగారపు గొలుసును బలంగా లాక్కొని వెళ్లారు. ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరు వ్యక్తులు గుర్తు పట్టలేని విధంగా ఒకరు హెల్మెట్‌పెట్టుకుని ఉండగా, మరొకరు టోపీ ధరించి ఉన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొత్తపేట పోలీసులు తెలిపారు.

మంగళగిరిలో మరో సెల్‌ఫోన్ చోరీ

ప్రజాశక్తి -మంగళగిరి

మంగళగిరి పట్నంలో మరో మోబైల్ చోరీ జరిగింది. ద్విచక్ర వాహనంపై నుండి పడిపోతున్నట్లు నటిస్తూ సెల్ ఫోన్‌లు చోరీకి గురౌతున్నాయి. ఇదే తరహాలో మంగళగిరి హుస్సేన్ కట్ట వద్ద మంగళవారం సెల్ ఫోన్ చోరీ జరిగింది. పడిపోతున్న వ్యక్తిని కాపాడేందుకు ప్రయత్నించిన వ్యక్తి పైజేబులోని ఫోన్‌ను గుర్తు తెలియని దుండగులు పట్టుకుని పారిపోయారు.

కలెక్టర్‌ను కలిసిన ఎపిజిఇఎఫ్ నూతన కార్యవర్గం

ప్రజాశక్తి -గుంటూరు

ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా గుంటూరు జిల్లా నూతన కమీటి అధ్యక్షులు బత్తుల అంకమ్మరావు సారథ్యంలో జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి , జాయింట్ కలెక్టర్ రాజకుమారిని మంగళవారం మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందించి నూతన కమీటిని పరిచయం చేశారు .ఈ సందర్భంగా అంకమ్మరావు మాట్లాడుతు వివిధ సమస్యలను కలెక్టర్ దష్టికి తీసుకొచ్చారు. వారి విజ్ఞప్తులను సావధానంగా విన్న కలెక్టర్ ఖచ్చితంగా ఉద్యోగులకు తన సహకారం ఉంటుందని, అదే సమయములో ఉద్యోగులు కూడ బాధ్యతగా వారి విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమములో ఏపీ జి ఈ ఎఫ్ రాష్ట్ర కోశాధికారి సోమరౌతు రామకష్ణ, రాష్ట్ర జాయింట్ సెక్రెటరి వెంకటరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరి రామకృష్ణరెడ్డి, జిల్లా కన్వీనర్ హర్షవర్ధన్ జిల్లా కార్యవర్గం నాగిరెడ్డి, రవీంద్రబాబు, అంతోని గ్రామసచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ని, జెసిని కలిసిన ఎపిజిఇఎఫ్ నూతన కార్యవర్గం

చిలకలూరిపేట పురపాలక సంఘం

Roc.No. 370/Works/2022/E1 Date : 26-09-2023

E-Procurement Notice

I. 1. Number of Works : 5 (New) **2. Estimate Contract Value : 16,86,568/-**

3. Name of Work :- Construction of Roads, Culverts, drain and suply of man mazdoor and chlorine gas cylinders at various places Chilakaluripet Municipality under General Funds.

4. Bid Document Download Start Date : 27-09-2023 11.00 AM
5. Bid Document Download End Date : 11-10-2023 4.00 PM
6. Bid Submission Closing Date : 11-10-2023 4.30 PM

II. 1. Number of Works : 18 (recall) **2. Estimate Contract Value : 69,98,196/-**

3. Name of Work :- Construction of Arch, Roads, drains, RCC Culverts at various places in Chilakaluripet Municipality under General Funds, GGMP and MPLADS

4. Bid Document Download Start Date : 26-09-2023 11.00 AM
5. Bid Document Download End Date : 04-10-2023 4.00 PM
6. Bid Submission Closing Date : 04-10-2023 4.30 PM

7. Name and address of the office : **Commissioner**
Chilakaluripet Municipality,
Phone : 08647 - 253994, 9849906585

for other detaisl Visit : https://tender.apeprocurement.gov.in

స్వచ్ఛ భారత్ - స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ చిలకలూరిపేట

Sd/- Commissioner,
Chilakaluripet Municipality.

దావా నోటీసు
ఒంగోలు 1వ అదనపు జూనియర్ జిల్లా జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ.నెం.207/2022
ఓ.ఎస్.నెం.264/2022

స్వర్ణ నరసయ్య ....పిటిషనరు
వర్సెస్
మోటుపోతుల వెంకటేశ్వర్లు ... రెస్పాండెంట్

To
మోటుపోతుల వెంకటేశ్వర్లు.
తండ్రి చలపతి అలియాస్ వెంకట చలపతిరావు,వయస్సు 51 సం.లు,
హిందువు, వ్యాపారం, వెంకటేశ్వర కాలనీ,
ఉడ్ కాంప్లెక్స్,100 అడుగుల రోడ్డు,
డోరు నెం.6-17, ఒంగోలు టౌన్ & మండలం,
ప్రకాశం జిల్లా.

పై తెలిపిన కోర్టువారి ఎదుట పై తెలిపిన పిటీషనరు ఈ దావాలో పై తెలిపిన పిటీషన్ ను తనకు మీ నుండి రావలసిన ప్రోనోటు బాకీ మొత్తము రూ.5,69,664/-లను వసూలు పరచుకొను నిమిత్తము మీ తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్థిని జప్తు చేయు నిమిత్తము ఆర్డర్ 38, రూలు 5 మరియు సెక్షన్ 151 సి.పి.సి. ప్రకారము పిటీషన్ దాఖలు చేయగా మీ నోటీసు నిమిత్తం పై తెలిపిన కోర్టువారి యెదుట తేది 05.10.2023 కి వాయిదా అయివున్నది. ఇందు విషయమై మీకు ఎలాంటి ఆక్షేపణలు వున్ననూ పై తెలిపిన కోర్టువారి యెదుట తేది 05.10.2023న ఉదయం 10:30 ని?లకు హాజరై మనవి చేసుకొనవలసినదిగా తెలియపరచడమైనది. లేని యెడల మీ పరోక్షమున పై పిటీషన్ ను తీర్మానం చేయుదురని తెలియపరచడమైనది.

షెడ్యూలు

ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్ రిజిస్ట్రీ, టంగుటూరు మండలం, వల్లూరు పంచాయితీ, వల్లూరు సర్వే నెం.396/5, విస్తీర్ణం య.0-21 సెంట్లులో య.0-15.3/4 సెంట్లులో భాగపంపిణీ జరుగని ప్రతివాది సగ భాగము య.0-15.3/4లోని య.0-07.3/4 సెంట్లు స్థలముకు హద్దులు :
తూర్పు : పాకల సుబ్బారావు గారి భూమి
దక్షిణం : తుపాకుల అక్కమ్మ గారి భూమి
పడమర : గోసు సుబ్బయ్య గారి భూమి
ఉత్తరం : దాచేపల్లి రామారావు గారి భూమి
మార్కెట్ వాల్యూ : రూ.15,00,000/-లు

// కోర్టువారి ఉత్తర్వులతో //

ఒంగోలు,
తేది : 26.09.2023 ఇట్లు
కరణం వాసుదేవరావు,
వాది తరపు న్యాయవాది,
ఒంగోలు, ప్రకాశం జిల్లా,

IN THE COURT OF THE MVACT CUM XXVI ADDL CHIEF JUDGE CITY CIVIL COURT AT HYDERABAD
M.V.O.P.No. **681** of **2023**

Between:
Nuzhat Fatima ...Petitioner
AND
Noorbasha Jani Basha & others ...Respondents

To,
Shaik Karimulla s/o Abdul Raheem, Aged 45 years, occ. Driver, R/o. 2-382/10A, Vemuluripadu, Aminabad, Guntur, A.P. 522529

Please take notice that the above petitoner had filed the case for grant of compensation for the injuries sustained by name Nuzhat Fatima in a motor vehicle accident which occured on 29-01-2023 under the limits of p.s. Miryalaguda Rural.

The above case is posted to 20-10-2023 at 10-30 AM for your appearence and counter. If you fail to appear before this Hon'ble Court on specified date and time either in person or through an advocate, else the case will be decided exparte.

(BY ORDER OF THE COURT)
K.ANAND REDDY
D.VENKAT RAMANA
Counsels for the petitioner
Flat No.212, Jamuna Towers,
Opp. Yashoda Hospital,
Malakpet, Hyderabad-36

దావా నోటీసు
ఒంగోలు 1వ అదనపు జూనియర్ జిల్లా జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం:264/2022

స్వర్ణ నరసయ్య ...వాది
వర్సెస్
మోటుపోతుల వెంకటేశ్వర్లు .... ప్రతివాది

To,
మోటుపోతుల వెంకటేశ్వర్లు,
తండ్రి చలపతి అలియాస్ వెంకట చలపతిరావు,
వయస్సు 51 సం.లు, హిందువు, వ్యాపారం,
వెంకటేశ్వర కాలనీ, ఉడ్ కాంప్లెక్స్,
100 అడుగుల రోడ్డు, డోరు నెం.6-17,
ఒంగోలు టౌన్ & మండలం, ప్రకాశం జిల్లా.

పై తెలిపిన కోర్టువారి ఎదుట పై తెలిపిన వాది పై తెలిపిన దావాను తనకు మీ నుండి రావలసినప్రోనోటు బాకీ మొత్తము రూ.5,69,664/-లను రాబట్టుకొను నిమిత్తము మీపై దావా దాఖలు చేయగా, సదరు దావా మీ నోటీసు నిమిత్తం తేది 05.10.2023కి పై తెలిపిన కోర్టువారి యెదుట వాయిదా అయివున్నది. ఇందు విషయమై మీకు ఎలాంటి ఆక్షేపణలు వున్ననూ పై తెలిపిన కోర్టువారి యెదుట తేది 05.10.2023న ఉదయం 10:30 ని.లకు హాజరై మనవి చేసుకొనవలసినదిగా తెలియ పరచడమైనది. లేని యెడల మీ పరోక్షమున పై దావాను తీర్మానం చేయుదురని తెలియపరచడమైనది.

// కోర్టువారి ఉత్తర్వులతో //

ఒంగోలు,
తేది:26-09-2023 ఇట్లు
కరణం వాసుదేవరావు,
వాది తరపు న్యాయవాది,
ఒంగోలు, ప్రకాశం జిల్లా

BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL CUM III ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT, AT :: HYDERABAD
M.V.OP. No. **1938** OF **2019**

Between:
Gampala Simhadri & 5 others **...Petitioners**
AND
Gavini Nagaraju & 2 others **...Respondents**

To,
1. Gavini Nagaraju, S/o.Durgaiah, aged Major, Occ.: Business, R/o. 7/86, Main Rosd, Bapatla Town and Mandal, Guntur District. **...Respondent No.1**

Whereas the Petitioner herein has instituted MVOP for seeking compensation on the account of accident against you. You are hereby summoned to appear in the court of Hon'ble III Addl. Chief Judge, City Civil Court at Hyderabad, in person or through Advocate duly instructed, on **18-10-2023** at **10:30** a.m., failing which the matter will be heard and decided ex-parte.

//By order of the Hon'ble Court//
G.GOWRI SHANKER
Advocate
16-2-147/38, Anand Nagar,
Behind Chermas, Signature Bar,
Malakpet, Hyderabad.
Cell No.9246533756

జనరల్ నోటీసు
మహారాజశ్రీ గురజాల సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఐ.పి. నెం. 40/2023

బిట్వీన్ :
జూలకంటి శ్రీనివాసరావు .... పిటీషనర్
మరియు
1. విరాటపు వీరాంజనేయులు మరియు 4 ఇతరులు ....రెస్పాండెంట్స్

టు,
1. విరాటపు వీరాంజనేయులు, తండ్రి లింగయ్య ఆర్/ఓ బ్రాహ్మణపల్లి గ్రామం, పిడుగురాళ్ళ మండలం, పల్నాడు జిల్లా.
2. పాలపాటి ఆంజనేయులు, తండ్రి నారాయణ, ఆర్/ఓ చల్లగుండ్ల గ్రామం, నకరికల్లు మండలం, పల్నాడు జిల్లా.
3. కంపా నారాయణ, తండ్రి శేషు, ఆర్/ఓ కామేపల్లి గ్రామం, పిడుగురాళ్ల మండలం, పల్నాడు జిల్లా.
4. కట్ట సోమిరెడ్డి తండ్రి రామిరెడ్డి, ఆర్/ఓ మాడుగులపల్లి గ్రామం, మండలం, నల్గొండ జిల్లా.
5. ది అఫీషియల్ రిసీవర్, గుంటూరు కోర్టు కాంప్లెక్స్, నగరంపాలెం, గుంటూరు.

ఈ పై నెంబరు ఐ.పి.లో పిటీషనరు తనను ఇన్సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుతూ పిటీషన్ దాఖలా చేసియున్నందున సదరు పిటీషన్‌పై ఎవరైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొన వలసినదిగా కోరుతూ శ్రీ కోర్టువారు జనరల్ నోటీసు నిమిత్తం ఆర్డరు వేసియున్నందున ది.10-10-2023 వాయిదా రోజు ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ ప్లీడరుగారి ద్వారా గాని హాజరై తమకు గల ఆక్షేపణలు తెలియజేయగలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదాతేది: 10-10-2023

వెలిశల రామకృష్ణ,
పిబివి భవాని,
పిటీషనర్ తరపు అడ్వకేట్, గురజాల.
సెల్ : 9505034007

ఒకటిన విజయవాడలో యుటిఎఫ్ స్వర్ణోత్సవాలు

- రేపు పల్నాడుకు జాతా రాక సందర్భంగా వినుకొండ, నరసరావుపేటలో బైక్ ర్యాలీలు
- స్వర్ణోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన నాయకులు

వినుకొండలో..

నరసరావుపేటలో..

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ ధ్యేయంగా 1974 ఆగస్టు 10న ఆవిర్భవించిన ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 49 ఏళ్లు పూర్తి చేసుకొని 50వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా అక్టోబర్ 1న స్వర్ణోత్సవాలు విజయవాడలో నిర్వహించనున్నట్లు యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు స్వర్ణోత్సవాల వాల్‌పోస్టర్‌ను పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో, వినుకొండలోని ప్రాంతీయ కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ 49 ఏళ్లలో యుటిఎఫ్ ఎన్నో విజయాలను సాధించిందని, విద్యారంగం బలోపేతానికి ప్రభుత్వానికి అనేక సలహాలు, సూచనలు ఇచ్చిందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా వెనుకబడిన జిల్లాల్లో విద్యారంగం బలోపేతానికి యుటిఎఫ్ చేసిన కృషి మరువలేనిదన్నారు. వెనుకబడిన ప్రాంతాల్లో చిన్నారులను బడికి పంపించేందుకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించడంలో యుటిఎఫ్ పాత్ర ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుతం ఉపాధ్యాయ, ఉద్యోగుల పాత పెన్షన్ విధానం అమలు కోసం యుటిఎఫ్ పోరాడుతోందన్నారు. స్వర్ణోత్సవాల సందర్భంగా బైక్ జాతాలు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నాయన్నారు. హిందూపురం నుండి బయలుదేరిన స్వర్ణోత్సవ జాతా గురువారం వినుకొండ, నరసరావుపేటకు చేరుతుందని ఈ రెండు పట్టణాల్లో నిర్వహించే ద్విచక్ర వాహన ర్యాలీలో ఉపాధ్యాయులు, విద్యా రంగ శ్రేయోభిలాషులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.విజయసారథి, సహాధ్యక్షులు ఎం.మోహన్‌రావు, జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిలర్లు ఖాసీంపీరా, పట్టణ కార్యదర్శి వెంకటేశ్వరరావు, సత్యానంద్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు రవికుమార్, అజయ్ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్‌లు పోలయ్య, నాగరాజు, వినుకొండ మండల శాఖ బాధ్యులు రమేష్‌బాబు, తిరుపతిరెడ్డి, భాస్కర్, రామిరెడ్డి, జిలాని, రామారావు, గోవిందు నాయక్, మల్లికార్జున, నాగేంద్రుడు పాల్గొన్నారు.

చదువుకుంటేనే మంచి భవిష్యత్

ప్రజాశక్తి - రెంటచింతల

ఒత్తిడిని అధిగమించి అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని, సంకల్పమే బలమని, పట్టుబడితే విజయం సొంతమవుతుందని జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎల్.వరలక్ష్మి అన్నారు. మండల కేంద్రమైన రెంటచింతలలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను ఆమె మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు ఏమైనా ఉంటే చెప్పాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. గతేడాది పదో తరగతిలో 93 శాతం ఉత్తీర్ణత సాధించారని, ఈసారి నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. బాగా చదువుకుంటే మంచి భవిష్యత్ ఉంటుందని, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఉద్బోధించారు. విద్యార్థి దశలో పదో తరగతి కీలకమని, అందరూ శ్రద్ధగా చదవాలని పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులతో చర్చించారు. ఆమె వెంట ప్రిన్సిపల్ మోహన్ వర ప్రసాద్, భాగ్యమేరీ, సత్తార్ బేగం ఉన్నారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎల్.వరలక్ష్మి

నేడు యడ్లపాడులో జగనన్నకు చెబుదాం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

మండల కేంద్రమైన యడ్లపాడులో 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహిస్తామని పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. యడ్లపాడులోని తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపంలో జరిగే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి పరిష్కారానికి కృషి చేస్తారని, ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ప్రకటనలో పేర్కొన్నారు.

విశ్రాంత సైనికుల సమస్యలు పరిష్కారానికి చర్యలు

- ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రాధాన్యం, ఇంటి పన్ను నుండి మినహాయింపు
- సైనిక 90 సెంట్లలో సంక్షేమ కార్యాలయం : జెసి ఎ.శ్యామ్‌ప్రసాద్

జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌తో మాజీ సైనికులు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

విశ్రాంత సైనికుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్ అన్నారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జిల్లా సైనిక్ బోర్డ్ కమిటీ తొలి సమావేశం జరిగింది. సమావేశానికి జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ ముగ్గురు వీర వితంతువులు, వీర మాతలకు త్వరలో 300 గజాలు ఇంటి స్థలాన్ని అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జీవో 83 ఆధారంగా మాజీ సైనికులకు ఇంటి పన్ను మినహాయింపు కచ్చితంగా అమలు చేయాలని, ఈ మేరకు మున్సిపల్ కమిషనర్‌కు సూచనలు చేస్తానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగ భర్తీలో మాజీ సైనికులకు 2 శాతం రిజర్వేషన్ పక్కాగా అమలు చేస్తామని, ఉద్యోగ విరమణ పొందిన సైనికులకు 2.5 ఎకరాల మాగాణి సాగు భూమి, 5 ఎకరాల మెట్ట భూమి పంపిణీకి చర్యలు తీసుకోవడంతో పాటు 10 ఏళ్లు దాటిన పట్టాలను 22 ఏ నుండి తొలగించేందుకు ప్రతిపాదనలు పంపాలని అధికారులు ఆదేశించారు. సైనిక సంక్షేమ కార్యాలయం నిర్మాణానికి 90 సెంట్లు భూమిని గుర్తించాలన్నారు. సమావేశంలో జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి ఆర్.బి షీలా, అదనపు ఎస్పీ రాఘవేంద్ర, ఆర్డీవోలు ఎం.శేషిరెడ్డి, రాజకుమారి, కమాండర్ సిహెచ్ నవీన్‌రెడ్డి, మాజీ సైనికులు, జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఒకటిన ఉమ్మడి గుంటూరు జిల్లా ఖోఖో జట్ల ఎంపిక

ప్రజాశక్తి - నకరికల్లు

ఉమ్మడి గుంటూరు జిల్లా జూనియర్ బాల, బాలికల విభాగంలో ఖోఖో జట్ల ఎంపిక వచ్చే నెల 1వ తేదీన నరసరావుపేటలోని శంకర భారతిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతుందని జిల్లా ఖోఖో అసోసియేషన్ కార్యదర్శి చింతా పుల్లయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికల్లో పాల్గొనేవారు తమ వయస్సు ధ్రువీకరణ పత్రంతో రావాలని, 2006 జనవరి 1 తర్వాత జన్మించిన వారై ఉండాలని తెలిపారు. వయస్సు, ఎత్తు, బరువులకు, మొత్తం 250 పాయింట్స్ మించి ఉండకూడదని పేర్కొన్నారు. ఎంపికైన వారు వచ్చే నెల 20, 21 22 తేదీల్లో చిత్తూరు జిల్లా యాదమరిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు. వివరాల కోసం జి.ఝాన్సీరాణి, ఫిజికల్ డైరెక్టర్ 9949533234ను సంప్రదించాలని సూచించారు.

పరీక్షలు చేస్తున్న వైద్యులు

158 మందికి ఉచిత గుండె వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - విజయపురిసౌత్ : గుండె వ్యాధులపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని నాగార్జున సాగర్ కుడి జలవిద్యుత్ కేంద్రం ఇఇ వైఎస్‌అర్కే ప్రసాద్ అన్నారు. మంగళవారం నాగార్జున సాగర్ ఏపీ జెన్కో మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో భవ్యహెల్త్ సర్వీసెస్ ద్వారా ఉచిత గుండె వైద్య శిబిరాన్ని స్థానిక జెన్కో క్వాటర్స్ వద్ద నిర్వహించారు. కార్డియాలజిస్ట్ డాక్టర్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో 158 మందికి బీపీ, ఈసీజీ, టూ డి, ఎకో గుండె పరీక్షలు చేశారు. ఆరుగురికి సమస్య ఉన్నట్లు గుర్తించి చికిత్స కోసం సిఫార్సు చేశారు. వైఎస్‌అర్కే ప్రసాద్ మాట్లాడుతూ గుండె వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యాయామం, దైనందిన అలవాట్లు, ఆహార నియమాలు పాటిస్తే గుండె ఆరోగ్యంగా ఉంటుందన్నారు. జెన్కో డిఇ జి.రాజారెడ్డి మాట్లాడుతూ ఇటీవల చిన్నవయస్సు వారు సైతం గుండె జబ్బులు భారిన పడుతున్నారన్నారు. గుండె జబ్బులను ప్రాథమికంగా గుర్తించి చికిత్స తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యులు షమీర్ అలీ, బి.ఉషా భవాని, టెక్నిషియన్స్ రమేష్, గంగాధర్, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు పర్యాటక దినోత్సవం ర్యాలీ

ప్రజాశక్తి - అమరావతి : ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా బుధవారం ఉదయం 10 గంటలకు అమరావతిలోని బస్టాండు వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి మ్యూజియం మీదుగా శ్రీ అమరేశ్వర స్వామి దేవాలయం వరకు ర్యాలీ, మానవహారం ఉంటుందని పంచాయతీ కార్యదర్శి పి.నాగరాజు తెలిపారు. మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ ర్యాలీకి అమరావతి ప్రజా ప్రతినిధులు, అంగన్వాడీ, ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు, ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది హాజరవుతారని తెలిపారు. ప్రజలూ పాల్గొనాలని కోరారు.

అనంతపద్మనాభశర్మకు ప్రమోషన్

ప్రజాశక్తి - రెంటచింతల : మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంటగా పని చేస్తున్న జూలకంటి అనంతపద్మనాభశర్మ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏవో)గా ప్రమోషన్ పొందారు. ఈ మేరకు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపిడిఒ మహాలక్ష్మి తెలిపారు. వెల్దుర్తి మండల ఏవో అనంత పద్మనాభశర్మ నియమితులయ్యారు. 30 ఏళ్లుగా ఉద్యోగం చేస్తున్న ఆయన అనేక అవార్డులు, రివార్డులు పొందారని ఎంపిడిఒ అభినందించారు.

పైలెట్ ప్రాజెక్టుగా పొనుగుపాడులో ఆరోగ్య సురక్ష క్యాంప్

ప్రజాశక్తి-గుంటూరు

ఫిరంగిపురం మండలం, పొనుగుపాడు జెడ్పీ హైస్కూల్లో పైలెట్ ప్రాజెక్టుగా ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి ప్రారంభించారు. ముందుగా వైద్యశిబిరంలో రోగులకు పరీక్షలు, చికిత్సలు అందించేందుకు చేసిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. రోగులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య శిబిరం ద్వారా వారికి అందిస్తున్న చికిత్సలపై ఆరా తీశారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష పై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజారోగ్య రంగంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఒక విప్లవాత్మకమైన ముందడుగన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సిఎం సెప్టెంబర్ 30న లాంఛనంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించనున్నారని తెలిపారు. ఇందులో భాగంగా పొనుగుపాడులో గ్రామం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైనందని చెప్పారు. ఫ్యామిలి డాక్టర్ కాన్సెప్ట్‌తో ప్రభుత్వ వైద్యాన్ని గ్రామానికి చేరువ చేయడం జరిగిందని తెలిపారు. మరింత మెరుగ్గా ప్రజలకు వైద్యాన్ని అందించేందుకు వారి ఇంటి వద్దకు ఆరోగ్య కార్యకర్తలు వచ్చి కుటుంబంలో అనారోగ్యంతో వున్న వారిని గుర్తించి కేస్ షీట్ తయారు చేసి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ఆరోగ్య పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకోవడం కోసం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సౌలభ్యాన్ని కల్పిస్తుందన్నారు. క్రొత్తగా పట్టణ ప్రాంతాలలో అర్బన్ హెల్త్ సెంటర్లు, విలేజ్ హెల్త్ క్లినిక్స్ నిర్మించి అందులో అటెండర్ పోస్టు నుండి స్పెషలిస్ట్ డాక్టర్ల వరకు భర్తీ చేసి వైద్య చికిత్సలు అందిస్తున్నట్లు తెలిపారు. పొనుగుపాడు గ్రామంలో రూ.3.20 కోట్లతో ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో ఉచిత పరీక్షలు చేయడంతో పాటు వారికి అవసరమైన మందులు ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. అవసరమైన పక్షంలో రోగి జబ్బు ఆధారంగా పెద్ద ఆసుపత్రులకు పంపి వారికి మంచి నాణ్యమైన చికిత్స అందించడం జరుగుతుందన్నారు. రోగి యొక్క ఆరోగ్య పరిస్థితులను బట్టి వారిని ఆరోగ్యశ్రీ ఆసుపత్రులలో కూడా చేర్పించి నాణ్యమైన వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. ఈ నెల 30 వ తేదీ నుండి జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలుపుతూ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శ్రావణబాబు , పొనుగుపాడు పీహెచ్సీ వైద్యులు డాక్టర్ ఫరీనా బేగమ్, యంపీపీ షయన్ నర్గీస్, జెడ్పీటీసీ దాసరి కత్తెరేణమ్మ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశం గురించి వివరిస్తూ ఆరోగ్యమే మహాభాగ్యమని, పరిసరాలు, ఇల్లు పరిశుభ్రంగా వుంచుకోవాలని, బహిరంగ మల, మూత్ర విసర్జన చేయరాదని వివరించారు. అలాగే ఈ వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం కంటి జబ్బు రోగులకు కంటి అద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫిరంగిపురం మండల తఃహశీల్దార్ పద్మనాభుడు, గైనకాలజిస్ట్ డాక్టర్ భీమేష్‌నాయక్, డాక్టర్ చుక్కా రత్నమన్మోహన్, డాక్టర్ శివగోపాల్, డాక్టర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

జీవో 21ను రద్దు చేయాలి

ప్రజాశక్తి -మంగళగిరి

ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, జీవో నెంబర్ 21 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 6 తేదీన జరిగే చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నన్నపనేని శివాజీ పిలుపునిచ్చారు. మంగళవారం మంగళగిరిలో టాటా మ్యాజిక్ ఆటో స్టాండ్ వద్ద జరిగిన సమావేశంలో మాట్లాడారు. పెట్రోలు, డీజిల్, గ్యాస్, ఇన్సూరెన్స్ ప్రీమియం ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. పట్టణ ప్రాంతాల్లో ఆటోలకు పార్కింగ్ స్థలాలు కేటాయించాలని అన్నారు. చలో విజయవాడ కార్యక్రమానికి ఈ ప్రాంతం నుండి పెద్ద సంఖ్యలో ఆటో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి వై కమలాకర్, టాటా మ్యాజిక్ యూనియన్ అధ్యక్షులు జి నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు షేక్ అబ్దుల్ సత్తార్, గౌరవ సలహాదారుడు కొండలు, సభ్యులు ఏ వెంకటేశ్వరరావు, పిచ్చియా చౌదరి పాల్గొన్నారు.

రేపూడిలో వివిప్యాట్స్ గోడౌన్ పరిశీలన

ప్రజాశక్తి-గుంటూరు :రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీలలో భాగంగా మంగళవారం ఫిరంగిపురం మండలం రేపూడి గ్రామం వ్యవసాయ మార్కెట్‌లో వీవీపాట్స్ భద్రపరచిన గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్‌రెడ్డి తనిఖీ చేశారు. వీవీపాట్స్ పనితీరు, వాటి ఫిట్నెస్ పరీక్షలు నిర్వహిస్తున్న బెల్ ఇంజనీర్ల బందంతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. వీవీపాట్స్ పనితీరు పరిశీలనలో భాగంగా యాక్సెప్టెన్స్ టెస్ట్ ప్రొసీజర్స్ ద్వారా పరిశీలిస్తున్నట్లు బెల్ ఇంజనీర్లు జిల్లా కలెక్టర్‌కు ఈ సందర్భంగా వివరించారు. బెల్ ఇంజనీర్ల పరిశీలన అనంతరం అన్ని వీవీపాట్స్‌ను పకడ్బందీగా భద్రపరచేందుకు చర్యలు తీసుకోవాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యం. వెంకట శివరామి రెడ్డి ని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ వీవీపాట్స్ పరిశీలన కార్యక్రమంలో ఫిరంగిపురం తహశీల్దార్ పద్మనాభుడు, సిపిఐ (ఎం) పార్టీ ప్రతినిధి సిహెచ్. వెంకటేశ్వర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు.

రేపు విజయవాడలో మహాధర్నా

జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని నాయకులు డిమాండ్

ప్రజాశక్తి-తాడేపల్లి

జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈనెల 29న విజయవాడ ధర్నాచౌక్‌లో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ తాడేపల్లి పట్టణంలోని ప్రకాష్‌నగర్‌లో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టిలపై హత్యలు, అత్యాచారాలు కేసులు విచారించడానికి ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విజిలెన్స్ మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేసి ంఘాలకు కమిటీలకు ప్రాతినిధ్యం ఇవ్వాలన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాలరాసి మనువాద రాజ్యాంగాన్ని తీసుకురావడానికి బిజెపి ప్రయత్నిస్తుందని విమర్శించారు. దేశ వ్యాప్తంగా ఎస్‌సి, ఎస్‌టిలపై జరుగుతున్న మారణకాండ దాడులకు వ్యతిరేకంగా ప్రజాసంఘాలు, అభ్యుదయ వాదులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, కెవిపిఎస్ నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు, వేముల దుర్గారావు, వి.శాస్త్రి, బి.నవనీతం తదితరులు పాల్గొన్నారు.

కొండవీటి వాగు ముంపు సమస్యను పరిష్కరించాలి

ప్రజాశక్తి - తాడికొండ

కొండవీటి వాగు ముంపు సమస్యను పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం తాడికొండ తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కొండవీటి వాగు ముంపు వలన వందలాది ఎకరాలు నీటమునిగి రైతులు పంట నష్టపోయారని అన్నారు. దీనికి శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నష్టపరిహారాన్ని అందజేయాలన్నారు. వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లను అమర్చడాన్ని ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. 9 గంటల ఉచిత విద్యుత్ను పగటి పూట అందించాలన్నారు ఉపాధి హామీ పథకంలో 100 రోజులకి పనులు పెంచాలని, భూ యజమానితో సంబంధం లేకుండా కౌలుదారులకు గుర్తింపు కార్డులు ఇచ్చి రుణాలు మంజూరు చేయాలన్నారు. పొలాలకు వేళ్లే డొంక రోడ్లను మార్కెట్ యార్డ్ నిధులతో ఆధునీకరించాలని అన్నారు. కొండవీటు వాగు పైన ఎత్తిపోతల పథకం నిర్మించడం వలన రావేల పొన్నెకల్లు తాడికొండ లాం,తదితర గ్రామాలకు సాగు నీరు అందించవచ్చని అన్నారు. రహదారికి ఇరువైపుల మార్జిన్ వేయాలన్నారు. వ్యవసాయ కార్మికుల జీవనోపాధికి ప్రతి కుటుంబానికి రూ.20వేల ఆర్థిక సాయం అందించాలన్నారు.వీటన్నిటిపై వినతి పత్రాన్ని డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు చింతల భాస్కరరావు, ఏరువ అంజి రెడ్డి, భద్రయ్య. మోహనరావు. వెంకటేశ్వరరావు. నరసింహారావు. సుబ్బారావు. రాజు. దానియేలు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయం వద్ద దర్నాలో మాట్లాడుతున్న అజయ్ కుమార్

తహశీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

నిబంధనల ప్రకారమే బహుళంతస్తు భవనాలు : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలో బహుళ అంతస్తు నిర్మాణాలు ర్యాంప్‌లు రోడ్డుమీదకు రాకూడదని, సెట్ బ్యాక్‌లో ఎటువంటి నిర్మాణాలు చేయకూడదని, నిబంధనలు పాటించని వాటికి ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ జారీ చేయబోమని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. మంగళవారం కమిషనర్ వసంతరాయపురంలో ఆక్యుపెన్సీ సర్టిఫికెట్‌కి దరఖాస్తు చేసుకున్న భవనాలను, శారదాకాలని, మల్లిఖార్జున పేట, భారత్ పేట, శ్రీనగర్ తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించి పట్టణ ప్రణాళిక, ప్రజారోగ్య అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నిబందనల మేరకు మాత్రమే నగరంలో బహుళ అంతస్తు భవనాలు నిర్మాణాలు జరగాలని, నిబందనలు ఉల్లంఘన చేస్తే తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. ర్యాంప్‌లు రోడ్ మీదకు రాకుండా చూడాలన్నారు. ఎల్.టి.పి.లు నూతనంగా బహుళ అంతస్తు భవనాలకు అనుమతుల కోసం ఆన్ లైన్ ద్వారా డి.పి.ఎం.ఎస్.లో తప్పనిసరిగా నిర్దేశిత ధ్రువ పత్రాలు, నిబందనలకు అనుగుణంగా దరఖాస్తు చేయాలని, లేకుంటే తదుపరి అనుమతుల జారీ నిలిపివేయడం జరుగుతుందన్నారు. మాస్టర్ ప్లాన్ ఎలైన్మెంట్ కాని, మాస్టర్ ప్లాన్‌లో చేసిన భవన నిర్మాణాలకు ఆక్యుపెన్సీ అనుమతులు ఇవ్వబడవన్నారు. సెట్‌బ్యాక్ పోర్షన్‌లో, రోడ్ వైడినింగ్ పోర్షన్ లో ఎటువంటి నిర్మాణం చేసినా, నిర్ణీత ఎత్తు మించినా కూడా ఆక్యుపెన్సీ ఇవ్వడం జరగదన్నారు. అనుమతి పొందిన ప్లాన్ ప్రకారం గ్రీనరీకి కేటాయింపు ఉండాలని, రెయిన్ వాటర్ హార్వెస్ట్ పిట్‌లు నామమాత్రం కాకుండా పక్కాగా పని చేసేలా కనెక్షన్ చేయాలన్నారు. ర్యాంప్‌లు రోడ్ల మీదకు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్మాణాలు జరిగే సమయంలోనే వార్డ్ సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు నిర్దేశిత అనుమతి పొందిన ప్లాన్ ప్రకారం నిర్మాణం జరుగుతున్నదీ లేనిదీ పరిశీలించాలని ఆదేశించారు. అనంతరం పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులు పరిశీలించి కార్యదర్శులు తమ సచివాలయం పరిధిలో పారిశుధ్య పనులకు భాధ్యత వహించాలని, గ్యాంగ్ వర్క్ పనుల రిపోర్ట్ ప్రతి రోజు తమకు పంపాలన్నారు. డంపర్ బిన్ల దగ్గర అపరిశుభ్రం లేకుండా చూడాలని, సెకండరి కలెక్షన్ పాయింట్స్ నుండి నిర్దేశిత సమయంలో చెత్త తరలించాలన్నారు.పర్యటనలో సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, డిప్యూటీ సిటి ప్లానర్ కోటయ్య, అసిస్టెంట్ సిటి ప్లానర్లు బాబురావు, టిపిఓ నాగ వల్లి, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

అవసరమైతే కొరియర్ ద్వారా మందులు

- ఆరోగ్య సమస్యల వివరాలు యాప్‌లో నమోదు
- వైద్యారోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ టి.కృష్ణబాబు
- నకరికల్లులో వివరాల సేకరణపై క్షేత్రస్థాయి పరిశీలన

ప్రజాశక్తి - నకరికల్లు

ప్రజారోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని వైద్యారోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ టి.కృష్ణబాబు అన్నారు. మండల కేంద్రమైన నకరికల్లులో చేపట్టిన ఆరోగ్య సురక్ష సర్వేను పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌తో కలిసి కృష్ణబాబు మంగళవారం పరిశీలించారు. ప్రతి జిల్లాలో పైలెట్ హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 10032 హెల్త్ క్లినిక్‌లు, 542 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయని చెప్పారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ ఎఎన్ఎం, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెళ్లి సర్వే చేస్తారని, ఆ సమాచారాన్ని యాప్‌లో నమోదు చేస్తారని తెలిపారు. ఈ సమాచారాన్ని స్థానిక వైద్యులతో పాటు మరో ఇద్దరు నిపుణులూ పరిశీలిస్తారని, అవసరమైన వారికి పూర్తిస్థాయిలో చికిత్స నిర్వహించి ఉచితంగా మందులు అందిస్తారని వివరించారు. దీర్ఘకాలిక వ్యాధులున్న వారికి సంబంధిత వైద్యశాలలో ఆరోగ్యశ్రీ కార్డుపైన చికిత్స నిర్వహిస్తామన్నారు. వారికి కావాల్సిన మందులు పూర్తి స్థాయిలో అందుతున్నాయో లేదో తెలుసుకుని, లేకుంటే గ్రామాల్లోని హెల్త్ సెంటర్లకు కొరియర్స్ ద్వారా మందులు అందజేస్తామన్నారు. రూ.67 కోట్ల మందులను కొనుగోలు చేసి హెల్త్ క్లినిక్‌లకు పంపినట్లు వివరించారు. అనంతరం వైద్యశాలకు వెళ్లి రికార్డులను పరిశీలించి సమస్యలేమైనా ఉన్నాయా? అని అడిగారు. కార్యక్రమంలో ఎపిఎం ఎస్ఐడిసి మేనేజింగ్ డైరెక్టర్ మురళీధర్‌రెడ్డి, ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ, జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి బి.రవి, ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం నోడల్ ఆఫీసర్ హనుమకుమార్, డాక్టర్ గీతాంజలి, మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం ఆఫీసర్ నాగపద్మజ, డిఆర్‌డిఎ పీడీ బాలునాయక్, తహశీల్దార్ నగేష్, ఎంపిడిఒ బి.శ్రీనివాస్‌రెడ్డి, వైద్యులు శ్రీను నాయక్, నాగమణి పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో వివరాల సేకరణను పరిశీలిస్తున్న వైద్యారోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, పల్నాడు జిల్లా కలెక్టర్

పరిపాలనాధికారిగా సిహెచ్ వెంకటరవి

ప్రజాశక్తి-ఈపూరు

ఈపూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయ పరిపాలనాధికారిగా సిహెచ్ వెంకటరవి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న వెంకటరవికు ప్రమోషన్‌తో నూతన బాధ్యల్లో చేరారు. ఆయనకు ఎంపిడిఒ ఎవి రంగనాయకులు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

పిల్లలకు కుటుంబం నుంచి క్రమశిక్షణ

ప్రజాశక్తి - పెదకూరపాడు

పిల్లలు కుటుంబం నుంచి క్రమశిక్షణ నేర్చుకుంటారని పెదకూరపాడు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం పెదకూరపాడు పంచాయతీ కార్యాలయంలో సిస్టర్స్ వారి ఆధ్వర్యంలో గ్రామస్థాయి బాలల రక్షణ కమిటీని గ్రామస్థాయి అధికారులకు శిక్షణిచ్చారు. కమిటీ అధ్యక్షులుగా సిహెచ్ స్రవంతి వ్యవహరించగా బి.బాబు రిసోర్స్ పర్సన్‌గా పలు అంశాలను వివరించారు.



నరగాయపాలెంలో పారిశుధ్య ప్రతిజ్ఞ

ప్రజాశక్తి - వినుకొండ

స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా మండలంలోని నరగాయపాలెంలో ఎంఆర్పీ ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి ఎర్రయ్య మంగళవారం పర్యటించారు. ఎస్‌డబ్ల్యూ పిసి సెట్ పరిశీలించారు. సైడు కాల్వల్లో పూడిక తీయించి బ్లీచింగ్ చల్లించారు. ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు మరుగుదొడ్లను నిర్మించుకోవాలని, బహిరంగ మలవిసర్జన లేని గ్రామముగా తీర్చిదిద్దాలని కోరారు. మరుగుదొడ్డి సౌకర్యం లేని వారు సామాజిక లేదా సామూహిక మరుగుదొడ్లను వినియోగించుకోవాలని అన్నారు. పరిశుభ్రమైన గ్రామంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్థానికులతో ప్రతిజ్ఞ చేయించారు.

బోనాలు సమర్పణ

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక దక్షిణం బజార్‌లోని బద్రావతి సమేత భవనా ఋషి దేవస్థానంలో గణేష్ మహోత్సవంలో భాగంగా గ్రామ దేవతలకు, స్వామివార్లకు బోనాలు సమర్పించారు.

మధ్యాహ్న భోజన రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్. పుష్పలత పాల్గొని బోనాలు సమర్పించారు.

మౌలిక సమస్యలను తీరిస్తేనే అభివృద్ధి

ప్రజాశక్తి - వినుకొండ

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాల పేరుతో ప్రజలను మోసం చేస్తోందని గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కోట నాయక్, పిడిఎం రాష్ట్ర నాయకులు వై.వెంకటేశ్వరరావు విమర్శించారు. ఇలాంటి పథకాలు ప్రజల మౌలిక సమస్యలు తీర్చలేవని పిడిఎం ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాన్ని మంగళవారం సిపిఎం కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవరత్నాలు లాంటి నగదు బదిలీ పథకాలతో ప్రజలను ఆదుకోలేరని, వారి మౌలిక సమస్యలు తీర్చినప్పుడే అభివృద్ధి సాధ్యమని అన్నారు. కుటుంబంలో ఎంతమంది చదువుకుంటే అందరికీ అమ్మబడి ఇస్తానని ఎన్నికల ముందు వాగ్దానం చేసిన జగన్మోహన్‌రెడ్డి గద్దెనక్కాక ఒక్కరికే పరిమితం చేయటం మోసపూరితమన్నారు. పథకాలకు అనేక ఆంక్షలు పెట్టి ఆశ, అంగన్వాడి తదితర స్కీం వర్కర్లు, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల కుటుంబాలకు పథకాలు దూరం చేయటం అన్యాయమన్నారు. గత ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిమ్ మైనారిటీ, వికలాంగుల కార్పొరేషన్ల ద్వారా రుణాలు, ఆటోలు, కార్లు, ట్రాక్టర్లు, మూడు చక్రాల వాహనాలు భూములు, ఇళ్లు, పెళ్లి కానుక లాంటి పథకాలు అమలు చేయగా ఈ ప్రభుత్వం కార్పొరేషన్‌లకు నిధులు లేకుండా అన్యాయం చేసిందన్నారు. ఏ పాలకులైనా అధికారం అడ్డం పెట్టుకొని వారి వర్గం ప్రయోజనాలు నెరవేర్చుకునేవాళ్లేనని విమర్శించారు. మౌలికమైన మార్పు కోసం వ్యవస్థను మార్చే ఉద్యమాల్లో ప్రజలు భాగస్వాములవ్వాలని కోరారు. కార్యక్రమంలో పిడిఎం జిల్లా అధ్యక్షులు మస్తాన్‌వలి, తదితరులు పాల్గొన్నారు.

సరైన ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా బిడ్డలు

ప్రజాశక్తి - వినుకొండ

గర్భిణులు సరైన పోషకాహారం తీసుకోవడం వల్ల బిడ్డ ఆరోగ్యంగా, ఎదుగుదలకు తోడ్పాటు ఉంటుందని అంగన్వాడి సూపర్వైజర్ పద్మజారాణి అన్నారు. మండలంలోని కనుమల చెరువు అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం పౌష్టికాహార మహోత్సవాన్ని నిర్వహించారు. పోషకాహారం ప్రాముఖ్యతపై గర్భిణులకు, కిశోర బాలికలకు పద్మాజారాణి వివరించారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, గర్భిణులు క్రమం తప్పకుండా ఐరన్ మాత్రలు, అంగన్వాడీ సెంటర్‌లో ఇచ్చే పౌష్టికాహారం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. సరైన సమయంలో వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలని, పిల్లలకు కూడా వేయించాలని అన్నారు. కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త నాగమల్లేశ్వరి, డిజిటల్ అసిస్టెంట్ సాయి, టి.ఆదిరెడ్డి పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మకు ఘననివాళులు

ప్రజాశక్తి - మాచర్ల

చాకలి ఐలమ్మ చిన్న నాటి నుండే ఉద్యమ స్ఫూర్తిని కల్గి ఉండేదని ఐలమ్మ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మన్నెం పాండురంగారావు అన్నారు. చాకలి ఐలమ్మ 128వ జయంతిని పురస్కరించుకుని స్థానిక ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమానికి జడ్‌పిటిసి మల్లుస్వామి, ప్రముఖ న్యాయవాది ఆవుల ఉదయభాస్కరరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొంత భూమి లేని ఐలమ్మ కుల వృత్తితో పాటు నాలుగెకరాల భూమిని కౌలుకు తీసుకుని, తద్వారా వచ్చే ఆదాయంతో జీవనం సాగించేవారని తెలిపారు. 11వ ఆంధ్ర మహసభలో సభ్యురాలిగా చేరి ప్రజల్లో చైతన్యాన్ని కలిగించారన్నారు. పటేళ్లు, దొరలు, పట్వారీలు బలవంతంగా పన్నులు వసూలు చేసే విధానాన్ని ఐలమ్మ నాయకత్వంలో ప్రజలు ప్రతిఘటించారని తెలిపారు. ఆమె పోరాట స్ఫూర్తిని అందరూ అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో గుమ్మడి నాసరయ్య, షేక్ ఆన్వర్‌బాషా, జి.ఈశ్వరయ్య, ఎ.రామ్‌సాయి, కిరణ్, బి.వెంకటేశ్వర్లు, కె.వెంకటేశ్వర్లు, ఎం.భాస్కరరెడ్డి, యు.జాని పాల్గొన్నారు.

వందేళ్ల వృద్ధుడు మృతి

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణానికి చెందిన శతాధిక వృద్ధుడు కోటి రాఘవరెడ్డి (100) సోమవారం మృతి చెందారు. ఆయన భౌతికకాయాన్ని పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, మాచర్ల మున్సిపల్ మాజీ చైర్మన్ తురక కిషోర్ సందర్శించి నివాళులర్పించారు. సాయిమార్కొండారెడ్డి మాట్లాడుతూ అప్పట్లో మాచర్లే కాక పల్నాడు ప్రాంతంలోనే రేడియో మెకానిక్‌గా రాఘవరెడ్డి ఎంతో గుర్తింపు పొందారని అన్నారు. రాఘవరెడ్డి కుమారుడు చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ వందేళ్లయినా తన తండ్రి ఎంతో ఆరోగ్యంగా ఉండేవారని, ఎవరి మీదా ఆధారపడకుండా తన పని తను చేసుకునేవారని చెప్పారు. రెండు నెలల నుంచి ఆరోగ్యం క్షీణించిందని వివరించారు.

నివాళులర్పిస్తున్న సాయిమార్కొండారెడ్డి తదితరులు

ప్రజాశక్తి 7
గుంటూరు జిల్లా
బుధవారం 27 సెప్టెంబర్ 2023

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

ఇంటింటి సర్వేలో ఎనిమిది డెంగీ కేసులు నమోదు

సర్వేలో వెలుగు చూస్తున్న రక్తహీనత

ప్రజాశక్తి-తెనాలి

సీజనల్ వ్యాధులపై అధికారులు అప్రమత్తమయ్యారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సిబ్బంది సర్వే నిర్వహిస్తున్నారు. డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, బోధకాలు, మెదడువాపు వంటి వ్యాధులకు కారణమౌతున్న దోమల నియంత్రణా చర్యలపై అధికారులు దృష్టిసారించారు. తెనాలి డివిజన్‌లో ఇప్పటివరకూ ఎనిమిది డెంగ్యూ కేసులు నమోదైనట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. దీనికి తోడు వచ్చేనెల 5 నుంచి ప్రారంభం కానున్న జగనన్న సురక్ష హెల్త్ క్యాంపులకు సంబందించి ఇంటింటి సర్వేలు జరుగుతున్నారు. రక్తహీనత కేసులు కూడా నమోదౌతున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబందించిన వివరాలిలా ఉన్నాయి.

వర్షాలు, వాతావరణ మార్పుల్లో భాగంగా కీటకజనిత వ్యాధులు ప్రభలే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ముఖ్యంగా డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, మెదడువాపు వంటి వ్యాధులకు కారణమౌతున్న దోమల తీవ్రత పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అధికంగా ఉంది. దీనికి కారణం డ్రెయినేజ్ వ్యవస్థ పటిష్టంగా లేకపోవటం, వ్యవస్థ సక్రమంగా ఉన్న చోట, రోజువారీ క్లీనింగ్ లేకపోవటం, దీనికి తోడు ప్రజల నిర్లక్ష్యంతో ఇంటి ఆవరణల్లో ఉండే నీటి నిల్వలు. ఈ నేపథ్యంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అర్బన్ హెల్త్ సెంటర్లు, పిహెచ్‌సిల సిబ్బంది, మలేరియా, ఫైలేరియా విభాగాలు, ఏఎన్‌ఎంలు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. జ్వరపీడితులుగా ఉన్న వారి రక్త నమూనాలను సేకరిస్తున్నారు. కొందరైతే స్వచ్ఛందంగా ఆరోగ్య కేంద్రాలకు వచ్చి రక్త పరీక్షలు చేయించుకుంటున్నారు. ఈ క్రమంలో సర్వేలో తెనాలి డివిజన్‌లో 8 డెంగ్యూ కేసులు నమోదైనట్లు అధికారులు చెబుతున్నారు. అలాగే జగనన్న సురక్షపై ఇంటింటికి అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య సిబ్బంది బిపి, షుగర్, రక్తహీనత, దీర్ఘకాలిక సమస్యలున్న వారిని గుర్తిస్తున్నారు. వీరికి వచ్చేనెల ఐదున నిర్వహించే జగనన్న సురక్ష ఆరోగ్య శిభిరాల్లో వైద్య సదుపాయం కల్పిస్తారని అధికారులు చెబుతున్నారు. అయితే ఇంటింటి సర్వేలో బిపి, షుగర్‌తో పాటు గర్భిణీలలో, విద్యార్థినుల్లో రక్తహీనత కన్పిస్తున్నట్లు చెబుతున్నారు. దాదాపు పది శాతం వరకూ రక్తహీనత కేసులు గుర్తిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.

దోమల నివారణతో వ్యాధుల నియంత్రణ

డెంగ్యూ, మలేరియి, టైఫాయిడ్, చికున్‌గున్యా, బోధకాలు, మెదడువాపు వంటి వ్యాధుల నియంత్రణ దోమలను అరికట్టడంతోనే సాధ్యం. వైద్య సిబ్బందికి ప్రజలు సహకరించాలని, ఇంటి ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకుంటే దోమలతీవ్రత తగ్గుతుందని, ఫలితంగా

దోమల నియంత్రణా చర్యల్లో ఆరోగ్య సిబ్బంది

రక్తపూతల సేకరణలో మలేరియా విభాగం

రోగాల బారినపడే ప్రమాదం ఉండదని వైద్యసిబ్బంది చెబుతున్నారు. ముఖ్యంగా తాజాగా నిలిచిన నీటిపై వృద్ధి చెందే దోమలతోనే డెంగ్యూ వ్యాప్తి చెందుతుంది. టైర్లు, కొబ్బరిబొండాలు, ప్లాస్టిక్ బాటిల్స్ వంటి వాటిల్లో నీరు చేరటం, ఆ నీటిలో వృద్ధి చెందిన దోమల ద్వారానే డెంగ్యూ ప్రభలుతుంది. ఈ పరిస్థితులను చక్కదిద్దేందుకు ఇంటింటి సర్వేతో పాటు ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య సిబ్బంది కరపత్రాలను కూడా పంచుతున్నారు.

ఎనిమిది డెంగీ కేసులు నమోదు

-సిహెచ్ ప్రభాకరరెడ్డి, ఏఎంవో, తెనాలి డివిజన్

మలేరియా విభాగంతోపాటు పట్టణ ఆరోగ్య కేంద్రాలు, పిహెచ్‌సిల సిబ్బంది ఇంటింటి సర్వేలు నిర్వహిస్తున్నారు. అనారోగ్యంతో ఉన్నవారికి రక్త నమూనాలను సేకరించి, పరీక్షిస్తున్నారు. ఈనేపధ్యంలో పట్టణ, గ్రామీణ పరిధిలో తెనాలి డివిజన్‌లో మొత్తం ఎనిమిది డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. దోమల తీవ్రతతోనే డెంగ్యూ వ్యాప్తి చెందిన నేపధ్యంలో దోమల నియంత్రణకు ఇంటింటికి అవగాహన కల్పిస్తున్నాం.

విజేతలకు బహుతులను అందజేస్తున్న కెఎల్ యు అద్యాపకులు

కెఎల్‌యులో ఘనంగా కుమార్తెల దినోత్సవం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కెఎల్‌యు డీమ్డ్ యూనివర్శిటీలో కుమార్తెల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మహిళా అభివృద్ధి సెల్ అధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వర్శిటీలోని పలువురి అద్యాపకుల కుమార్తెలు సందడి చేశారు. ఈ సందర్భంగా సెల్ కన్వీనర్ డాక్టర్ కె.రూత్ రమ్య మాట్లాడుతూ తల్లిదండ్రులను ప్రేమగా చూసుకోవడంలో కూతుర్లదే పైచేయి అని అన్నారు. ఆడ, మగా తేడా లేకుండా టెక్నాలజీలో దూసుకుపోతున్న ఈ రోజుల్లో ఆడపిల్లలు లేని లోటు ఎవరూ తీర్చలేనిది అని అన్నారు. ఎంతో మంది కుమార్తెలు తల్లిదండ్రలు గర్వపడేలా విజయాలు సాదిస్తున్నారని గుర్తు చేశారు. ఎంతోమంది అమ్మాయిలు తమ కుటుండాలను పోషించడమే కాకుండా వృద్దాప్యంలో ఉన్న తల్లిదండ్రులకు అమ్మలాగా సేవలు చేస్తున్నారని తెలిపారు. అందుకే సమాజంలో ఆడపిల్ల పాత్ర చాలా గొప్పదని అన్నారు. అనంతరం బాలికలకు వివిద రకాల ఆటల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పార్ధసారథి వర్మ, ప్రొఫెసర్ వైస్ ఛాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్, ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో ఎండి మురళి కాంత్, విద్యార్థులు

నెహ్రూనికేతన్ ప్రపంచ పర్యావరణ దినోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక బోస్ రోడ్డులోని నెహ్రూ నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పట్టణంలో ర్యాలీ నిర్వహిం చారు. పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ మురళి కాంత్ వి దాసరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గీతాకాంత్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మురళీకాంత్ మాట్లాడుతూ భూమ్మీద జీవరాసుల మనుగడ ప్రశాంతంగా ఉండాలంటే పర్యావరణ పరిరక్షణ ముఖ్యమన్నారు. ప్రకతిని కాపాడటంలో ప్రతి ఒక్కరూ భాగస్వా ములు కావాలన్నారు. ప్లాస్టిక్ ను నిషేధించి, మొక్కలు పెంపకాన్ని ప్రోత్సహించాలని కోరారు. గీతాకాంత్ మాట్లాడుతూ కాలుష్య రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ర్యాలీలో ప్లాస్టిక్ నిషేధం, పర్యావరణ పరిరక్షణ నినాదాలతో విద్యార్థులు ప్లకార్డులను ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి ప్రయాణాల్లో అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ

ప్రజాశక్తి-తెనాలిరూరల్ :ఇటీవల మతిచిందిన వీడియో గ్రాఫర్స్, ఫోటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పుట్టగుంట మల్లికార్జునరావుకు సంతాప సభ నిర్వహిం చారు. స్థానిక ఎన్జీఓ కళ్యాణమండపంలో మంగళ వారం నిర్వహించిన సభ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గంగానమ్మపేట శాఖ మేనేజరు విష్ణు, తాలూకా పోలీస్ స్టేషన్ ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. తొలత మల్లికార్జున రావు చిత్రపటానికి పూలమాలలువేసి అంజలి ఘటించారు. మల్లికార్జున రావుతో పాటు ప్రమాదవశాత్తు మృతిచెందిన వెంకట్‌కు, గత ఏడాదికాలంలో మరణించిన సుబ్రహ్మణ్యం, చిలుమూరు బాబి, రాఘవకు పలువురు ఫోటోగ్రాఫర్లు తమ సంతాపాన్ని తెలిపారు. అర్ధరాత్రి ప్రయాణాల్లో ఫోటోగ్రాఫర్లు అప్రమత్తత వహించాలని వక్తలు కోరారు. కుటుంబ భద్రత దృష్ట్యా ఫోటోగ్రాఫర్లు అందరూ ప్రమాద బీమా పాలసీలను చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమం లో అసోసియేషన్ అధ్యక్షులు ఫ్రాంక్లిన్ తదితరులు పాల్గున్నారు.

రజక చెరువులో వ్యర్థాల తొలిగింపు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఇంట్లో పనికిరాని వ్యర్థాలను, నీటి కుంటల్లో, చెరువుల్లో వేయడంద్వారా నీరు కలుషితమై, దుర్వాసనతో పాటు దోమలు అభివృద్ధి చెందే ప్రమాదం ఉందని మున్సిపల్ కమిషనర్ యం జశ్వంత్ రావు తెలిపారు. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం 37వ వార్డులో ఉన్న చిన్న రజకచెరువులో పేరుకుపోయిన వ్యర్థాలను పారిశుధ్య కార్మికులు తొలగించారు. తొలిగించిన వ్యర్థాలను వెంటనే ట్రాక్టర్ల ద్వారా కంపోస్ట్ యార్డుకు తరలించడం జరిగిందని శానిటరీ ఇన్స్పెక్టర్ ఆకుమర్తి రామచంద్రరావు తెలిపారు. చెత్త సేకరించే పారిశుధ్య కార్మికులకు చెత్త బుట్టలను అందజేయాలని కోరారు. కార్యక్రమంలో 37వ వార్డ్ కౌన్సిలర్ మల్లెబోయిన సువర్ణ రేఖా దేవి, మల్లెబోయిన రాము, గుమ్మడి ప్రసాద్, శానిటేషన్ సెక్రెటరీలు యన్ ప్రవీణ్ కుమార్, ఏ ఉమామహేశ్వరరావు, కె నాగరాజు, టి శ్రీనివాస్, పాల్గొన్నారు.

చిన్న రజక చెరువులో వ్యర్థాలు తొలిగిస్తున్న పారిశుధ్య కార్మికులు

మీట్‌ను ప్రారంభిస్తున్న కెల్ యు డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు

కెఎల్‌యులో ప్రపంచ ఎడ్యుకేషన్ మీట్

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కె ఎల్ డీమ్డ్ యూనివర్సిటీ లోని అంతర్జాతీయ సంబంధాల విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ ఎడ్యుకేషన్ మీట్ ను ఆ విభాగ డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భగాం వైస్ చాన్సలర్ డాక్టర్ జి. సారథి వర్మ ఈ సందర్భంగా ఆయన మాట్లలాడుతూ తమ వర్సిటీ లో చదువుకుని ఆపై విదేశాలలో ఉన్నత విద్యకోసం వెళ్లాలనుకునే విద్యార్థుల కోసం ఈ ఎడ్యుకేషన్ మీట్‌ను నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అమెరికా, కెనడా, ఇటలీ కి చెందిన పది ప్రముఖ విశ్వ విద్యాలయాల ప్రతినిధులు నుండ పాల్గొన్న ప్రతినిధులను విద్యార్థులు సంప్రతించి తమకున్నసందేహాలను నివృత్తి చేసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ వైస్ ఛాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్, ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావు, విధ్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ చప్పిడి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

అవినీతిపరుడు ఎమ్మెల్యే ఆర్కే : కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి - మంగళగిరి:అవినీతిపరుడు ఎమ్మెల్యే ఆర్కే అని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంగళవారం మంగళగిరిలో మీడియాతో మాట్లాడారు. ఉండవల్లి కొండ, గిరి ప్రదక్షణ, గౌతమ్ బుద్ధ రోడ్డు అన్ని పనుల్లో ఎమ్మెల్యే ఆర్కే అవినీతికి పాల్పడుతున్నారని విమర్శించారు. నవులూరు చెరువు, కాజ చెరువులో అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. ఎమ్మెల్యే అవినీతికి సహకరిస్తున్న అధికారులకు టిడిపి అధికారంలోకి వస్తే ఎలా ఉంటారో ఆలోచించుకోవాలని కోరారు. చంద్రబాబు నాయుడుకు సుప్రీంకోర్టులో న్యాయం జరుగుతుందని నమ్మకంలో ఉన్నామని అన్నారు. అక్రమ కేసులో ఇరికించి, సిఐడి పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారని విమర్శించారు.

సాహితీరంగంలో మూడున్నర దశాబ్దాలు వెలుగొందిన

వీరరాఘవాచార్యులకు నివాళి

ప్రజాశక్తి - తెనాలి: దర్శనాచర్య బిరుదాంకితులు డాక్టర్ కొండూరు వీరరాఘవచార్యులు 111వ జయంతి వేడుకలు స్థానిక శాఖా గ్రంధాలయంలో మంగళవారం నిర్వహించారు. సభకు డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు అధ్యక్షత వహించారు. సభలో ప్రధాన వక్తగా పాల్గొన్న విశ్రాంత తెలుగు పండితులు తుమ్మోజు లక్షణాచార్యులు మాట్లాడుతూ సాహితీ రంగంలో వీరరాఘవచార్యులు ఎనలేని కృషి చేశారన్నారు. శాస్త్ర పాండిత్యంతో పాటు కవితా సంపదను, ప్రాచీన సంప్రదాయాలతో పాటు ఆధునిక రీతులను సమపాళ్లలో మేళవించిన సాహితీప్రియుల్లో వీరరాఘవాచార్యులు ఒకరని కొనియాడారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆచార్య చంద్రపాటి నాగ వరప్రసాదరావు మాట్లాడుతూ వీరరాఘవాచర్యులు అనేక గద్య, పద్య రచనలు చేసి ఆచార్యులుగా మూడు దశాబ్దాలపాటు వెలుగొందారన్నారు. తొలుత వీర రాఘవచార్యుల కుటుంబ సభ్యులతో కలిసి అతిధులు ఆయన చిత్రపటానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా త్రీడీ డిజిటల్ ఆర్టిస్ట్ కాటూరి శ్రీహర్షను కొండూరు వీర రాఘువాచార్యులు పురస్కారంతో సత్కరించారు. కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఈ ఎల్ వి అప్పారావు, జి వి జి ఆచారి, కొండూరు శివప్రసాద్, కావూరి రమాదేవి, వజ్రాల నాగబాబు, అరుణ కుమార్, కె. జయ శేఖర్, ఆలూరి వెంకటేశ్వర్లు, మునగాల మహేష్ దంపతులు పాల్గొన్నారు.

వీర రాఘవాచార్యులు చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న అతిథులు కుటుంబ సభ్యులు

విజ్ఞాన్‌కు క్యూఎస్ ఐ-గేజ్ డైమండ్ రేటింగ్

ప్రజాశక్తి-గుంటూరు

లండన్‌లోని క్యూఎస్ ఇంటెలిజెన్స్ యూనిట్ ప్రతిష్టాత్మకంగా ప్రకటించే క్యూఎస్ ఐ-గేజ్ ఇంటర్నేషనల్ అక్రిడిటేషన్‌లో జిల్లాలోని, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీకి డైమండ్ రేటింగ్-ఇంటర్నేషనల్ అక్రిడిటేషన్ లభించింది. ఇందుకు సంబంధించిన అధికారిక ధవపత్రాన్ని చెన్నైలోని ట్రిడెంట్ హొటల్‌లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ చేతుల మీదుగా విజ్ఞాన్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ మంగళవారం అందుకున్నారు. ఈ సందర్భంగా వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ రఘునాథన్ మాట్లాడుతూ యూనివర్సిటీకి క్యూఎస్ ఐ-గేజ్ ఇంటర్నేషనల్ అక్రిడిటేషన్‌ను ఇవ్వాలంటే ప్రధానంగా 9 అంశాలను పరిగణలోనికి తీసుకుంటారన్నారు. వాటిలో టీచింగ్ అండ్ లెర్నింగ్, ఫ్యాకల్టీ క్వాలిటీ, ఎంప్లాయబిలిటీ, డైవర్సిటీ అండ్ యాక్సిసిబిలిటీ, ఫెసిలిటీస్, సోషల్ రెస్పాన్సిబిలిటీ, గవర్నెన్స్ అండ్ స్ట్రక్చర్, రీసెర్చ్, అకడమిక్ డెవలప్‌మెంట్ ప్రధానంగా ఉంటాయన్నారు. ఈ 9 విభాగాల్లోని అంశాల్లో విజ్ఞాన్స్ యూనివర్సిటీకు 6 విభాగాల్లో ప్లాటినమ్ రేటింగ్, 2 విభాగాల్లో గోల్డ్ రేటింగ్, 1 విభాగంలో డైమండ్ రేటింగ్ సాధించి 90 శాతం స్కోరుతో డైమండ్ రేటింగ్ అక్రిడిటేషన్ సాధించిందన్నారు. అకడమిక్ రెపుటేషన్, ఎంప్లాయర్ రెపుటేషన్, విద్యార్థుల నిష్పత్తికి తగ్గట్లుగా అధ్యాపకులు, స్కూపస్ జర్నల్స్‌లో పరిశోధన పేపర్లు ప్రచురించడంతో పాటు అధ్యాపకుల సైటేషన్స్ ఎక్కువగా ఉండటం, ఇంటర్నేషనల్ విద్యార్థులు కూడా సరైన నిష్పత్తిలో ఉండటం, ఎక్కువ మంది విద్యార్థులను వివిధ దేశాలకు చెందిన యూనివర్సిటీలతో అవగాహన ఒప్పందాలను కుదుర్చుకుని స్టూడెంట్ ఎక్స్‌చేంజ్ ప్రోగ్రామ్స్‌ను నిర్వహించడం వలనే తమ యూనివర్సిటీకు ఉత్తమ రేటింగ్ అక్రిడిటేషన్ లభించిదన్నారు. వర్సిటీకీ డైమండ్ రేటింగ్ రావటంపై విజ్ఞాన్స్ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకష్ణదేవరాయలు, వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ ఆనందం వ్యక్తం చేశారు.

మాట్లాడుతున్న ఎంఇఒ వెంకటేశ్వరరావు



ఉపాధ్యాయులు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి : ఎంఇఒ

ప్రజాశక్తి-గుంటూరు

మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు తమ నైపుణ్యాలను పెంచుకోవాలని గుంటూరు మండల విద్యాశాఖ అధికారి వి.వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక పాత బస్టాండ్ సెంటర్లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఈరోజు జరిగిన ఉర్దూ ఉపాధ్యాయుల పాఠశాల సముదాయ సమావేశాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిత్య విద్యార్థిగా ఉంటూ ఎల్లప్పుడూ తన బోధనా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని దానికిగాను స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు ఎంతగానో దోహదం చేస్తాయని అన్నారు. ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి యం.డీ.ఖాసిం మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ బోధనా నైపుణ్యాలను ఒకరితో ఒకరు పంచుకోవడానికి ఈ ఉపాధ్యాయ కాంప్లెక్స్ సమావేశాలు దోహదపడతాయని, కాబట్టి ప్రతి ఒక్క ఉపాధ్యాయులు సమావేశానికి హాజరై తమ బోధన అనుభవాలను పంచుకోవాలని అన్నారు. స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ ఎస్వీఆర్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం తమకు కేటాయించిన పాఠశాల కాంప్లెక్స్ సమావేశానికి అందరూ ఉపాధ్యాయులు తప్పక హాజరు కావాలని, ఎస్.సీ.ఈ.ఆర్టీ మరియు సబ్జెక్ట్ ఉపాధ్యాయుల ద్వారా రూపొందించిన కార్యక్రమ సూచనల ప్రకారము సమావేశాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.జఫరుల్లా ఖాన్, వసుంధర వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

30 మంది సెయింట్ ఆన్స్ విద్యార్థినులు రక్తదానం

ప్రజాశక్తి - గుంటూరు

గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కాలేజీలో మంగళవారం రక్తదానం శిబిరం నిర్వహించారు. డాక్టర్ ఎం.భాస్కర రావు పర్యవేక్షణలో 30 మంది విద్యార్థినులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సుకు కళాశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ రెవరెండ్ డాక్టర్ సిస్టర్ ఫాతిమారాణి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ పి.శ్రీరామచంద్రరాజ్ మాట్లాడుతూ రక్తదానంతో మరొకరి ప్రాణం కాపాడొచ్చని అన్నారు. రక్తదానంపై ఉన్న అపోహలను వీడాలని సూచించారు. రక్తదానం చేసిన వారిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ మేనేజర్ పిచ్చిరెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ రసూల్, పీడీ జి.బాలశౌరెడ్డి, డి.సైమన్, పి.సంధ్య, ఆర్.ఫణి, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ, హాజరైన మహిళలు

ఆరోగ్యాంధ్రప్రదేశ్‌కు ప్రభుత్వం కృషి

30 తేదీ వరకూ పోషన్ మహోత్సవ్ : రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ

ప్రజాశక్తి-గుంటూరు

మహిళలు, గర్భిణీలు, బాలింతలు, బాలలు ఆరోగ్యంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ అన్నారు. మంగళవారం జాతీయ మహిళా కమిషన్ వారి సౌజన్యంతో ఎపి మహిళా కమిషన్ ఆధ్వర్యంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, ఒంగోలు రీజియన్ ఆధ్వర్యంలో 6వ రాష్ట్రీయ పోషణ్ మహోత్సవం - 2023ను స్థానిక కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో నిర్వహించారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ వసంత బాల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వాసిరెడ్డి పద్మ, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా పాల్గొన్నారు. తొలుత జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ తృణ ధాన్యాలతో ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శ నను పరిశీలించారు. అనంతరం వాసిరెడ్డి పద్మ మాట్లాడుతూ రాష్ట్రం 'ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ 'గా వుండాలనేది సిఎం జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని, ప్రతి ఇంటికి వెళ్ళి గర్భిణీలకు పౌష్టికాహారం అందించడం జరుగుతుందని, ఇందులో భాగంగా సెప్టెంబర్ 1 నుండి 30 వరకు పోషణ్ మహోత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మని తెలిపారు. అలాగే ఈ నెల 30 వ తేది నుండి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఫైలెట్ ప్రాజెక్టు గా ఈ రోజు ఫిరంగిపురంలో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. వాలంటీర్లు, ఎఎన్ఎం లు ప్రతి ఇంటికి వెళ్ళి ఆరోగ్య స్థితిగతులను తెలుసుకోవడానికి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారన్నారు. ఐదు నుండి 18 సంవత్స రాల వయస్సు కలిగిన పిల్లలలో రక్తహీనత అధికంగా వుందని, పౌష్టికాహారం ఎలా తీసు కోవాలనే అంశాలపై ప్రతి ఇంటిలోని మహిళలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. తృణధాన్యాలు, తాజా పండ్లు, కూరగాయలు తినడం వలన పోషకాలు అందుతాయన్నారు. బాల్య వివాహాలను నిరోధించాలని, 18 సంవ త్సరాల లోపు వయస్సు ఉన్న పిల్లలకు వివాహం చేయరాదని, వారిని బాగా చది వించాలన్నారు. ఆరోగ్యంగా వుంటేనే ఏదైనా చేయగలమని, ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ వ్యవస్థలను ఉపయోగించు కుంటూ ముందుకు వెళ్లాలని కోరుతున్నా నన్నారు.

జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ 5 నుండి 18 సంవత్సరాలలోపు వయస్సు వున్న పిల్లలు 70 శాతం రక్తహీనత కలిగి వున్నారని, రక్తహీనతను నివారించడానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదన్నారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు న్యూట్రిషియన్ ఫుడ్ తీసుకోవాలని, 5 నుండి 18 సంవత్సరాల లోపు పిల్లలు బడిబయట ఉండకుండా బడిలోనే వుండే విధంగా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. వారికి మధ్యాహ్న భోజనంతో పాటు రాగి జావ, చిక్కీలు ఇస్తున్నామన్నారు. జెడ్పి చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా మాట్లాడుతూ పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమం చాలా మంచి కార్యక్రమన్నారు. పిల్లలు , మహిళలు, గర్భిణులు బాలింతలు తీసుకోవలసిన పౌష్టికాహారంలో తృణ ధాన్యాలు, తాజా పండ్లు, కూరగాయలు , ఆకుకూరలు , గుడ్లు కల్గిన ఆహారాన్ని అందిస్తే వారికి శారీరక, మానసిక ఎదుగుదలకు ఎంతో తోడ్పడుతుందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న రీసోర్స్ పర్సన్ జిజిహెచ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పద్మలత, గర్భిణులు, మహిళల ఆరోగ్య పోషణపై, ప్రొఫెసర్ కే. విశ్వేశ్వరరావు చిన్న పిల్లల అభివృద్ధికి తీసుకోవలసిన జాగ్రత్తలపై, ఏఎన్‌యు ప్రొఫెసర్ డాక్టర్ కే.వి.శాంతి పౌష్టికాహార స్వీకరణపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమ ంలో రాష్ట్ర మహిళా కమిషన్ సెక్రెటరీ శ్రీలక్ష్మీ, సభ్యులు రికియా బేగం, ఐసీడీఎస్ పీడీ మనోరంజని , ప్రిలిమనరీ అడ్వైజర్ బాల స్వామి పాల్గొన్నారు.

జాషువా రచనలు అజరామరం

ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జాషువాకు ఘన నివాళి - పలువురికి పురస్కారాలు ప్రదానం

ప్రజాశక్తి - ఎఎన్‌యు : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో మహాకవి గుర్రం జాషువా 128వ జయంతి మహోత్సవం మంగళవారం రెక్టార్ ఆచార్య పి.వరప్రసాద మూర్తి అధ్యక్షత డైక్‌మెన్ ఆడిటోరియంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ తెలుగు అధికార భాషా సంఘం అధ్యక్షులు పి. విజయబాబు జాషువా మాట్లాడుతూ సమాజంలో అస్పృశ్యత అంటరానితనం వేధించినా తనలో ఉన్న ప్రతిభ పాటవాలతో మహా కవిగా ఎదిగిన జాషువా జీవితం నేటితరం విద్యార్థులకు ఆదర్శప్రాయంగా నిలుస్తుందని అన్నారు. తన జీవితంలో ఎన్నో అవమానాలను దిగమింగి వాటిని సన్మానాలుగా మలుచుకుని విశ్వనరునీగా ఎదిగిన విధానం యావత్ ప్రపంచానికి దిక్సూచిగా నిలుస్తుందన్నారు . ప్రతి సామాజిక అంశంపై ఆయన చేసిన రచనలు నేటికీ అజరామరంగా నిలుస్తాయని వివరించారు. ఈ సందర్భంగా జాషువా రాసిన పలు పద్యాలను ఉదాహరణలతో అర్థవంతంగా వివరించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న వీసీ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ మాట్లాడుతూ మహా కవి గుర్రం జాషువా విశ్వ సౌభ్రాతృత్వాన్ని విశ్వ జనీనతను పటిష్ఠం చేసే రచనలు చేశారని కొనియాడారు. రవీంద్రనాథ్ ఠాగూర్ తన రచనల ద్వారా ప్రపంచాన్ని చుట్టారని, గుర్రం జాషువా తన సాహిత్యం ద్వారా జాతిని జాగృతం చేశారన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో తెలుగు, సంస్కృత విభాగాల్లో రవీంద్రనాథ్ ఠాగూర్, గుర్రం జాషువా లపై సమగ్ర అధ్యయనాలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. సభకు అధ్యక్షత వహించిన రెక్టార్ ఆచార్య పి . వరప్రసాద్ మూర్తి మాట్లాడుతూ గుర్రం జాషువా నవయుగ కవి చక్రవర్తిగా, కవి కోకిలగా, విశ్వకవి సామ్రాట్ గా, కవిత్రయానికి వారసుడిగా నిలుస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరణ, యూనివర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్ ప్రొఫెసర్ స్వరూప రాణి, ప్రొఫెసర్ గంగాధర్, ప్రొఫెసర్ సిద్దయ్య, ప్రొఫెసర్ శ్రీనివాసరెడ్డి, ప్రొఫెసర్ ప్రమీలరాణి, సి డి సి డిన్ ప్రొఫెసర్ కె. మధుబాబు ప్రసంగించారు అనంతరం తెలుగు భాషా సంఘం ఆధ్వర్యంలో విశిష్ట సేవలు అందించిన సాహితీవేత్తలకు సాహితీ పురస్కారాలను ప్రధానం చేశారు.

సాహితీ పురస్కార గ్రహీతలు : పురస్కారాలు అందుకున్న వారిలో దుగ్గినపల్లి ఎజ్రయ్య, కొమ్మవరపు విల్సన్ రావు, విడదల సాంబశివరావు, పోగుల విజయశ్రీ, కొండపల్లి సుదర్శన రాజు, డాక్టర్ గుమ్మ సాంబశివరావు, డాక్టర్ కాకాని సుధాకర్, ప్రొఫెసర్ చల్లపల్లి స్వరూప రాణి, గుమ్మడి విజయ్ కుమార్, డి. అనిల్ కుమార్, డాక్టర్ పివి. సుబ్బారావులు ఉన్నారు. అనంతరం తెలుగు సంస్కృత శాఖలు సంయుక్తంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తత్వం, క్విజ్ వంటి వివిధ పోటీలలో విజేతలకు సర్టిఫికెట్లు బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి ముందుగా డాక్టర్ . జొన్నలగడ్డ శత కీర్తి బృందం రవీంద్రనాథ్ ఠాగూర్ రచించిన చండాలికా పద్య రూపక ప్రదర్శన తీరును కళ్లకు కట్టినట్లు ప్రదర్శించి అందరిని ఆలోచింపజేశారు.

పురస్కారాన్ని అందుకుంటున్న డి అనిల్ కుమార్

పురస్కారాన్ని అందుకుంటున్న కాకాని సుధాకర్

నృత్యాన్ని ప్రదర్శిస్తున్న విద్యార్థినులు